అక్షర విజేత
RNI NO :- TELTEL/2021/81079
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల పాఠకుల మన్ననలు పొందిన విజేత దిన పత్రిక లో పని చేయుటకు తెలంగాణ . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి బ్యూరో ఇంచార్జ్ ,స్టాఫ్ రిపోర్టర్ లు ,నియోజకవర్గ రిపోర్టర్ లు , మండల రిపోర్టర్ లు గా పని చేయుటకు ఆసక్తి ఉన్న , అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్.
ఎడిటర్: డా. బి అనిల్ కుమార్
7702866885 , 8090606049
www.aksharavijetha.com
epaper.aksharavijetha.com

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి :04 సంచిక 336 హైదారాబాద్ సంపాదకులు బి అనిల్ కుమార్ శనివారం 26-07-2025 పేజీలు:12 వెల:6.00 రూ

# సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తుంది



2

సోనియాగాంధీ రాసిన లేఖలో ఏముందో సీఎం రేవంత్ రెడ్డికి తెలియదు
కనీసం లేఖ చదివే తెలివి సైతం ఆయనకు లేదు
సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ ఉత్తరం రాశారని చెబుతున్నాడు
మాజీ మంత్రి కేటీఆర్

**అక్షరవిజేత,డెస్క్:**బీసీ రిజర్వేషన్ అంశంతోపాటు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ లేఖ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించిన తీరుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. శు

## జువైనల్ హెూమ్ నుంచి ఐదుగురు బాలలు మిస్
# మంత్రి సీతక్క సీరియస్



2

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన సీతక్క
ఈ క్రమంలో ఇద్దరు సుపర్వైజర్లపై వేటు


**అక్షరవిజేత,డెస్క్:**: సైదాబాద్ జువైనల్ హెూమ్ నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయిన ఘటనపై మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు.

## తెలంగాణలో ఉమ్మడి జిల్లాలకు
# ప్రత్యేక అధికారుల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సీఎస్
ప్రత్యేక అధికారులుగా హైదరాబాద్ జిల్లాకు ఇలంబర్తి, రంగారెడ్డికి దివ్య
ప్రత్యేక అధికారులు తమ తమ జిల్లాల్లో పర్యటించాలని ఆదేశాలు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై
## పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు




2

రేవంత్ రెడ్డి తన భార్య ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఆరోపణ
మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను ట్యాప్ చేశారన్న కౌశిక్ రెడ్డి
రేవంత్ రెడ్డి ఎవరెవరితో తిరిగారో ఆ పేర్లు బయటపెడతానని హెచ్చరిక

# తెలంగాణ క్యాబినెట్ భేటీ వాయిదా

**అక్షరవిజేత,డెస్క్:**తెలంగాణ క్యాబినెట్ సమావేశం వాయిదా పడింది. శుక్రవారం సచివాలయంలో జరగాల్సిన క్యాబినెట్ భేటీని సోమవారానికి వాయిదా వేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం జరగాల్సి ఉంది. అయితే, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. అదేవిధంగా, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొంటున్న నేపథ్యంలో మంత్రివర్గ సమావేశం వాయిదా వేసినట్లు తెలుస్తోంది. క్యాబినెట్ భేటీని సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు అధికారవర్గాల సమాచారం.



## 'కన్వర్టెడ్ బీసీ' అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారు

నరేంద్ర మోదీ బీసీ కాదంటూ బీసీ సమాజాన్ని అవమానించారని విమర్శ
రాహుల్ గాంధీ గురించి అడిగితే కాంగ్రెస్ నేతలు ఏం చెబుతారని ప్రశ్న

2

ఆయనకు గోబెల్స్ బహుమతి ఇవ్వాలని చురక



**అక్షరవిజేత,డెస్క్:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ కాదంటూ బీసీ సమాజాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. రాహుల్ గాంధీ గురించి అడిగితే కాంగ్రెస్ నాయకులు ఏం చెబుతారని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, మోదీ కన్వర్టెడ్ బీసీ అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారని విమర్శించారు. అందుకు ఆయనకు గోబెల్స్ బహుమతి

## యూట్యూబ్‌లో చూసి ఆహార నియమాలు పాటించి యువకుడు మృతి

తమిళనాడులోని కొలాచెల్ ప్రాంతంలో విషాదం
మూడు నెలలుగా యూట్యూబ్ ఛానళ్లను అనుసరిస్తూ కఠిన ఆహార నియమాలు
ఆహారం తీసుకోకుండా నీరు, పళ్ల రసాలు మాత్రమే తాగుతున్నాడని చెప్పిన కుటుంబ సభ్యులు

2

## మరో ఎయిరిండియాలో సాంకేతిక లోపం..
# టేకాఫ్ అయిన 18 నిమిషాలకే సమస్య

సాంకేతిక సమస్యను గుర్తించి వెనక్కి మళ్లించిన పైలట్లు
విమానం టేకాఫ్ అయిన చోటే ల్యాండింగ్

2

ఎయిరిండియా విమానాల్లో ఆందోళన కలిగిస్తున్న వరుస సాంకేతిక లోపాలు




**అక్షరవిజేత,డెస్క్:**జైపూర్ నుండి ముంబైకి బయలుదేరిన ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. విమానం టేకాఫ్ అయిన 18 నిమిషాలకే పైలట్లు సాంకేతిక సమస్యను గుర్తించారు. వెంటనే అప్రమత్తమై విమానాన్ని వెనక్కి మళ్లించారు. దీంతో విమానం సురక్షితంగా టేకాఫ్ అయిన ప్రదేశంలోనే ల్యాండ్ అయింది. ఈ సమయంలో విమానంలో

# సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే

మొదటి పేజీ తరువాయి,

క్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. సోనియాగాంధీ రాసిన లేఖలో ఏముందో సీఎం రేవంత్ రెడ్డికి తెలియదన్నారు. కనీసం లేఖ చదివే తెలివి సైతం ఆయనకు లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి తనకుందంటున్న డిగ్రీ సర్టిఫికేట్.. దొంగ డిగ్రీనేమో అంటూ ఈ సందర్భంగా కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ రాసిన లేఖలో ఏముందో తెలియకుండానే సీఎం రేవంత్ మురిసిపోయాడంటూ ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ ఉత్తరం రాశారని చెబుతున్నాడన్నారు. కానీ చదువు రాక సీఎం రేవంత్ రెడ్డి పరవశించి పోతున్నాడని చెప్పారు.అయితే రేవంత్ రెడ్డి కార్యక్రమానికి రాలేక పోతున్నానని మాత్రమే సోనియా గాంధీ రాసిన లేఖలో స్పష్టం చేశారని కేటీఆర్ వివరించారు. అంతేకానీ.. సదరు లేఖలో ఒక్క మాట కూడా ప్రశంస లేదని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాలేనన్న సోనియా గాంధీ మాటలే తనకు ఆస్కార్, లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులంటూ సీఎం రేవంత్ చెప్పుకొంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తుందన్నారు.

తెలంగాణలో కుల గణన అంశంపై జులై 24వ తేదీ అంటే.. గురువారం న్యూఢిల్లీలోని ఏఐసీసీ నూతన కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ, లోక్ సభ ఎంపీలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలంతా హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి ఆ పార్టీ అగ్రనేత, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్మన్ సోనియా గాంధీ హాజరు కాలేదు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ ప్రత్యేకంగా లేఖ రాశారు. తనకు పార్టీ అగ్రనేత సోనియాగాంధీ స్వయంగా లేఖ రాయడంపై సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ లేఖ తనకు నోబెల్ అవార్డుతో సమానమన్నారు. అలాగే ఈ లేఖ ఆస్కార్ అవార్డుగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైవిధంగా స్పందించారు.

# మంత్రి సీతక్క సీరియస్

మొదటి పేజీ తరువాయి,

ఈ ఘటనలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఇద్దరు సుపర్వైజర్లపై వేటు పడింది. జైలు సూపరింటెండెంట్ కు మెమో జారీ చేశారు. జువైనల్ హోమ్ బాలలు తప్పించుకుపోకుండా అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా ఆదేశాలిచ్చారు.ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి జువైనల్ హోమ్ నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయారు. ఈ ఘటనపై సచివాలయంలో మంత్రికి జువైనల్ వెల్ఫేర్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారు. జువైనల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్, అసిస్టెంట్ చీఫ్ ప్రొబేషన్ సూపర్వైజర్ నవీన్ ఘటన వివరాలను మంత్రికి వివరించారు. తప్పించుకుపోయిన ఐదుగురు బాలల్లో ముగ్గురు ఆచూకీ లభించిందని.. మిగిలిన ఇద్దరు బాలల ఆచూకీ కనుక్కునేందుకు పోలీసుల సహాయం తీసుకుంటున్నామని మంత్రికి అధికారులు వెల్లడించారు.

# తెలంగాణలో ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

మొదటి పేజీ తరువాయి,

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాకు ఇలంబర్తి, రంగారెడ్డి – డి. దివ్య, ఆదిలాబాద్ సి. హరికిరణ్, నల్గొండ – అనితా రామచంద్రన్, నిజామాబాద్ – ఆర్. హనుమంతు, మహబూబ్‌నగర్ – రవి, కరీంనగర్ – సర్ఫరాజ్ అహ్మద్, వరంగల్ – కె. శశాంక్, మెదక్ – ఎ శరత్, ఖమ్మం – కె. సురేంద్ర మోహన్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.భారీ వర్షాల నేపథ్యంలో ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన జిల్లాలను సందర్శించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిస్థితిని ఎదుర్కోవడానికి సంసిద్ధతపై అన్ని విభాగాలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆపద మిత్రులు, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సహాయం తీసుకోవాలని సూచించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి చివరకు తన భార్య ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు. భార్యాభర్తల ఫోన్లను ట్యాప్ చేయించి వింటున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు.ఫోన్ ట్యాపింగ్ సాధారణమేనని ఇటీవల ఢిల్లీలో రేవంత్ రెడ్డి అన్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌ను సహజమని చెప్పిన ముఖ్యమంత్రిపై ఈడీ, సీబీఐ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులతో పాటు సొంత మంత్రుల ఫోన్‌లను కూడా ఆయన ట్యాప్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇదే సమయంలో ఆయన ముఖ్యమంత్రిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తమపై ఇలాగే నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఆయన ఎవరెవరితో తిరిగారో ఆ పదహారు మంది పేర్లు బయటపెడతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్, ఢిల్లీ, దుబాయ్‌లలో ఎక్కడెక్కడ ఉన్నావో అందరికీ తెలుసునని ఘాటుగా విమర్శించారు. చివరకు మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు.

# 'కన్వర్టెడ్ బీసీ' అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారు

మొదటి పేజీ తరువాయి,

ఇవ్వాలని ఎద్దేవా చేశారు.రాష్ట్ర బీజేపీ కమిటీలో 20 పోస్టులు మాత్రమే ఉన్నాయని రామచందర్ రావు అన్నారు. ఎనిమిది మంది ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఏడుగురు కార్యదర్శులు, ఒక కోశాధికారి పోస్టు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ కుటుంబ పార్టీ అయినందువల్లే జంబో కమిటీ ఉంటుందని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లుగా తనకు ఎలాంటి రాష్ట్ర పదవి లేదని, ఇప్పుడు అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని అన్నారు.

# మరో ఎయిరిండియాలో సాంకేతిక లోపం..టేకాఫ్ అయిన 18 నిమిషాలకే సమస్య

మొదటి పేజీ తరువాయి,

ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది.ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత ఎయిరిండియా తరుచూ వార్తల్లో నిలుస్తోంది. ఈ వరుస ఘటనలు ప్రయాణికుల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం 188 మంది ప్రయాణికులు, సిబ్బందితో ప్రయాణిస్తున్న ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు అధికారులు తెలిపారు. మరో సంఘటనలో, హాంకాంగ్ నుండి ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చిన ఎయిరిండియా విమానం ఏ1 315 ల్యాండింగ్ అయిన వెంటనే పవర్ యూనిట్‌లో మంటలు చెలరేగాయి.

# యూట్యూబ్‌లో చూసి ఆహార నియమాలు పాటించి యువకుడు మృతి

మొదటి పేజీ తరువాయి,

బరువు తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగా యూట్యూబ్‌లో చూసి ఆహార నియమాలు పాటించిన పదిహేడేళ్ల యువకుడు శక్తీశ్వరన్ మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన తమిళనాడులోని కొలాచెల్ ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసుల విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. శక్తీశ్వరన్ గత మూడు నెలలుగా పలు యూట్యూబ్ ఛానళ్లను అనుసరిస్తూ కఠినమైన ఆహార నియమాలు పాటించినట్లు పోలీసులు గుర్తించారు. అతను ఆహారం తీసుకోకుండా కేవలం నీరు, పళ్ల రసాలు మాత్రమే తీసుకుంటున్నాడని కుటుంబ సభ్యులు విచారణలో తెలిపారు.శక్తీశ్వరన్ ఆహార నియమాలు పాటించే ముందు వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోలేదని తల్లిదండ్రులు పోలీసులకు వెల్లడించారు. కేవలం యూట్యూబ్ వీడియోల్లోని సూచనలనే అతను పాటించాడని వారు తెలిపారు. బరువు తగ్గడానికి వ్యాయామం కూడా చేస్తున్నాడని, కొన్ని మాత్రలు వాడుతున్నాడని చెప్పారు.గురువారం నాడు శక్తీశ్వరన్ ఒక్కసారిగా ఊపిరి ఆడక ఇంట్లో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతనిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతని మృతికి గల కారణాలు తెలుసుకోవడానికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్ల కొరతను, భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నేత

వాన కాలంలో కరెంటు సమస్యలు రానివం కిచ్చన్న లక్ష్మారెడ్డి



అక్షరవిజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం లో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కోరారు. తుక్కుగూడ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కేఎల్ఆర్, ను కలిసి కరెంట్ ట్రాన్స్ఫార్మర్ల సమస్యలనువివరించారు.వెంటనే స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి. ఢిల్లీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి, భట్టి విక్రమార్క ,దృష్టికి తీసుకెళ్లారు, కిచ్చెన్న.నియోజకవర్గంలో ఎక్కడా రైతులు, గృహ వినియోగదారులకు కరెంట్ సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.ఇప్పటికే గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తూ ఒక్కో ఇంటికి నెలకు కనీసం రూ. వెయ్యి ఆదా చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# పాఠశాల నిర్వహణపై అభినందించిన జిల్లా సివిల్ సప్లై



అక్షర విజేత, తాండూర్

వికారాబాద్ జిల్లా సివిల్ సప్లై బషీరాబాద్ మండల ప్రత్యేక అధికారి సుదర్శనం బషీరాబాద్ మండల కేజీబీవీ పాఠశాలను శుక్రవారం రోజు అకస్మిక తనిఖీ చేయడం జరిగినది. పాఠశాల తరగతి గదులు ,వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, ఆర్ఓ ప్లాంట్, కంప్యూటర్ రూమ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. పాఠశాల పరిసరాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి "సహపంక్తి" భోజనం చేసి వంట బాగుంది అని కితాబు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి రాములు, కేజీవీబీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గోదాము స్టోరేజ్ కి ఉపయోగ పడుతుంది

## రైస్ మిల్లు గోదాం ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

అక్షర విజేత, తాండూరు బషీరాబాద్ మండలాన్ని ఆదర్శ మండలంగా చేస్తా రైతులకు గోదాం స్టోరేజ్ కి ఉపయోగపడుతుంది రైస్ దాల్ మిల్లు నిర్మించుకునే వారికి సబ్సిడీ రుణాలు అందిస్తామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు బషీరాబాద్ మండలం నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం రైస్ మిల్లును శుక్రవారం రోజు ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ సత్యయ్య గౌడ్ ఈ సందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో యాలాల్ మండలంలో లక్ష్మీనారాయణ పూర్, పెద్దేముల్ లో మంబాపూర్, బషీరాబాద్ లో కాశీంపూర్ లో మరో మూడు సొసైటీలు మంజూరయ్యాయిఅని అన్నారు

నేను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ గా ఉన్నప్పుడు రైతులు, సొసైటీ బాగుండాలని ఆనాటి నాబార్డ్ చైర్మన్ చింతల గోవింద రాజుని హైదరాబాద్ కి





తీసుకువచ్చి సొసైటీకి ఆదాయం ఉండాలని చెప్పి ప్రతి సొసైటీకి గోదాం, రైస్ మిల్లు నిర్మించాలని చెప్తే, వారు అంగీకరించారు అని తెలియజేశారు.సొసైటీలపై నమ్మకం ఉండాలని, రైతులు తీసుకున్న ప్రతి రూపాయిని కంప్యూటర్ లో పొందుపర్చాం.అధికారులు మంచిగా రికవరీ చేసి సొసైటీలను బాగుచేయాలని అన్నారు.సొసైటీల ద్వారా వ్యాపారాలు చేసే వారికి తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్నాం. ఉద్యోగులకు భద్రత కల్పించి, 42% జీవో ద్వారా చాలా మంది ఉద్యోగులనూ రేగులరైజ్ చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి డిసిసి వైస్ చైర్మన్ రవి గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, సొసైటీ బ్యాంకు అధికారులు, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌతం, గోపాల్, గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలాల్ నరసింహులు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, శంకరప్ప, సొసైటీ సీఈఓ వెంకటయ్య, బందప్ప ఫారుక్, రామునాయక్, శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాలనుంచి వచ్చిన మాజీ సర్పంచులు, రైతులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు ఎన్ సీ రాజమౌళి

### గుడాల చంద్ర శేఖర్ గుప్తకు సన్మానం



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులుగా నియామకం అయిన గుడాల చంద్ర శేఖర్ ను శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులు జర్నలిస్టులు అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పని చేస్తుందని రాబోయే కాలంలో మరింత ప్రజలకు చేరువ అయ్యే విధంగా యూనియన్ కృషి చేయాలని అలాగే గజ్వేల్ నియోజకవర్గం టీజేయు అధ్యక్షుడిగా ఎన్నికైన గుడాల శేఖర్ అభినందనీయుడని పదవికి వన్నె తెచ్చే విధంగా ప్రజల కోసం జర్నలిస్టుల కోసం పాటుపడాలని ఆకాంక్షించారు.వారితో పాటు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, ఉత్తునూరి సంపత్, నరేందర్ రెడ్డి,మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కానిస్టేబుల్ ను సత్కరించిన మక్తల్ పోలీసులు



అక్షర విజేత కృష్ణ
నిత్యం డ్యూటీలో బిజీగా ఉండే జీవితాలు పోలీసులవి. మిగతా ఉద్యోగుల్లా పిల్లలకు, కుటుంబానికి సమయం ఇచ్చి గడిపే అవకాశం చాలా అరుదు. పోలీసు స్టేషనే ఇల్లు, కుటుంబం. కష్టం వచ్చినా, సుఖం వచ్చినా కుటుంబ సభ్యుల్లా ఒకరికి ఒకరు తోడుంటారు. అందుకు నిదర్శనంగా నిలిచింది మక్తల్ పోలీసు స్టేషన్. నిండు గర్భిణిగా ఉండి విధులు నిర్వహిస్తు సెలవుల్లో వెళ్తున్న మహిళా కానిస్టేబుల్ కు పోలీసు అధికారులు, సిబ్బంది తమ పోలీసు స్టేషన్ లోనే చీర, పూలు, పండ్లు పెట్టీ ఘనంగా సత్కరించారు. ఆ మహిళా కానిస్టేబుల్ ను అందరూ కుటుంబ సభ్యుల మాదిరిగా ధైర్యం చెప్పారు. మక్తల్ పోలీసు స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చైతన్య ప్రస్తుతం ఏడు నెలల గర్భిణి ఉండి సెలవులపై వెళ్తున్నందున పోలీసు స్టేషన్ లో శుక్రవారం సీఐ రామ్ లాల్, ఎస్.ఐ. భాగ్య లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో మహిళా ఎస్.ఐ. రేవతి, పోలీసు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఎప్పుడూ విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసులు, కేసులతో హడావిడిగా ఉండే పోలీసు స్టేషన్ లో తాను పని చేసే పోలీసు స్టేషన్ లోనే తనకు ఉన్నతాధికారుల సమక్షంలో ఘనంగా సన్మానించడంతో ఆ మహిళ కానిస్టేబుల్ ఆనందపడింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపింది.

## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి

### -వైద్యులు సమయ పాలన పాటించాలి
### -ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



అక్షర విజేత ములుగు ప్రతినిధి:
వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకొని, వర్షాకాలంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కు వచ్చే జ్వర పిడుతులకు ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని, మందుల నిల్వలు సరిపడే విధంగా ఉన్నాయ అని, వివరాలు అడుగగా, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్




మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్. శ్రవణ్ కుమార్ జ్వరంతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేస్తున్నామని, దానితోపాటు దోమల నియంత్రణ చర్యలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని, పెద్దవారికి టాబ్లెట్స్, చిన్న పిల్లలకు పౌడర్ రూపంలో ఉన్న మందులను చికిత్సగా ఇస్తున్నామని తెలిపారు.అనంతరం ఆయుష్ సెంటర్ను సందర్శించి ఎటువంటి సమస్యలతో ఆయుష్ సెంటర్కు ప్రజలు వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకోగా, చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అనోరెక్టల్, సాధారణ జబ్బుల తో ఎక్కువ వస్తున్నారని వారికి చికిత్సలు జేస్తున్నామని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే చేయాలని ప్రతి రోజు ఇంటింటి 20 మంది సందర్శన గావించాలని, దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆయుష్ డాక్టర్ సంధ్య ఫార్మసిస్ట్ ఉషారాణి, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, వసంత, ఆశా కార్యకర్తలు సుధారాణి, రేణుక, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీ.. మైనర్ సమస్య.. తీరేది ఎలా

### ఎన్నో ఏళ్లుగా తిష్ట వేసిన సమస్య
### అనేక ప్రమాదాలకు కారణం



అక్షర విజేత తల్లాడ:
తల్లాడ మేజర్ పంచాయతీలో ఒక చిన్న సమస్యకు కొన్ని సంవత్సరాల కాలంగా పరిష్కారం దొరకటం లేదు. చిన్న వర్షానికి చెరువుని తలపిస్తుంది.నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్న సంవత్సరాలకోలది సమస్య తిష్ట వేసి కూర్చుంది. తల్లాడ ప్రధాన కూడలిలో మురికి నీటి సమస్య, వర్షం నీరు ప్రధాన రహదారిపై తిష్ట వేసి అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. తల్లాడ మీదుగా రాజమండ్రి వెళ్లవలసిన అనేక భారీ వాహనాలు ప్రధాన కుడలి నుంచి వెళ్తూ నీటి సమస్య వల్ల రోడ్డు గుంతలుగా ఏర్పడి అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. గుంతలలో వర్షపు నీరు ఆగి మోటార్ సైకిల్ వాళ్లకు రోడ్డు గుంతలు కనిపించక గుంతలలో పడి కాలు విరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. నిత్యం ఈ రహదారిలో జిల్లాకు చెందిన మంత్రులు ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం ఆశ్చర్యంగా అనిపిస్తుంది. ఏదో నామమాత్రపు పరిష్కారం చూపిస్తున్న అది కొద్ది రోజులకే యధావిధి పరిస్థితి వస్తుంది. మేజర్ పంచాయితీలో ఇంత చిన్న సమస్యకు పరిష్కారం దొరకడం లేదంటే చూసే ప్రజలకే ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ సమస్యకు ఎందుకు శాశ్వత పరిష్కారం చూపించలేకపోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న పరిష్కారాలతో ప్రజాధనం వృధా కావటమే తప్ప శాశ్వత పరిష్కారం చూపించి సమస్యను త్వరగా పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. దీనికి సంబంధించిన అధికారులు సమస్యను పరిష్కరిస్తారో యధావిధిగా సమస్యను కొనసాగిస్తారో వేచి చూడాలి.

## విద్యార్థికి కనీస అభ్యసన సామర్థ్యాలు రావాలి

### విద్యాసాగర్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్



అక్షర విజేత కృష్ణ
కృష్ణ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడెబల్లూరులో జరుగుచున్న రెండవ రోజు కాంప్లెక్స్ సముదాయ సమావేశాన్ని పర్యవేక్షించడం జరిగింది అని ఈ కాంప్లెక్స్ సముదాయ సమావేశంలో ఉపాధ్యాయులకు మన పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ముఖ్యంగా ధారాళంగా చదవడం, పదాలను, సరళ వాక్యాలను చదవటం తప్పనిసరిగా రావాలని సూచించడం జరిగింది గ్రంథాలయ నిర్వహణలో భాగంగా పాఠశాలలో వారంలో కనీసం రెండు పీరియడ్లను తీసుకోవాలని తెలిపారు. ఈ గ్రంథాలయ పీరియళ్లలో గదిని అందంగా,రంగురంగుల పుస్తకాలతో అందుబాటులో ఉంచి విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందింప చేయుటకు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గౌరవ మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ.గణేష్ సింగ్ కిషోర్ తో పాటు మండల ఆర్పీలు నల్లే.శివరాజ్, యం.ఆర్.అజయ్ హనుమదాస, కళ్యాణి మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో గోడపైకి ఎక్కించిన కారు



అక్షర విజేత, దుండిగల్ :– మేడ్చల్ జిల్లా, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిదలోని శంభీపూర్‌లో రాత్రి సమయంలో గోడ పైకి ఎక్కిన కారు.ఉదయం రెండు గంటల సమయంలో ఒక టాటా కారు %దీచీా ూ08ుా%1239 డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా భయభ్రాంతులకు గురి చేసే విధంగా నడుపుతూ శంబిపూర్, మహేశ్వరం లోని ఒక ఇంటి గోడకి గుద్దుకున్నాడు తర్వాత డ్రైవరు అక్కడి నుంచి పారిపోయినాడు డ్రైవరు మద్యం సేవించి కారు నడిపినట్లు తెలుస్తుంది. కారును క్రేన్ సహాయంతో దింపిన ట్రాఫిక్ పోలీసులు. విషయం తెలుసుకున్న దుండిగల్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని దుండిగల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

### – వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు యాదవ్



అక్షర విజేత గజ్వేల్ :
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని నిరుపేదల బాగోగుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు యాదవ్ అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో శుక్రవారం రోజు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.దామరకుంట గ్రామానికి చెందిన బక్కల వెంకటేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన 20,500 రూపాయల చెక్కును వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు యాదవ్ బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రభు,సీనియర్ నాయకులు పత్తి ఆంజనేయులు,మంతూరి సత్యనారాయణ,బోలోబోయిన కుమార్,రవి గౌడ్,ప్రసాద్,బాబు,రాజు,యాదగిరి,పరమేష్,మండల యూత్ ప్రెసిడెంట్ శ్యాం ప్రసాద్ గౌడ్,బక్కల కిష్టయ్య,బాలయ్య,బాలచంద్రం,సంజీవ్,బక్కల ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటి తాళంచెవిని బయట పెట్టడం సులభంగా అనిపించవచ్చు కానీ ఇది చోరీలకు అవకాశం చేకూర్చుతుంది




అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :– విలాసాలకు అలవాటు పడి సేల్స్ గర్ల్ ముసుగులో దొంగతనాలకు పాల్పడుతున్న యువతిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేసారు.ఈ నెల 18 న జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి ఆల్విన్ కాలనీ లో ఓ ఇంట్లో దొంగతనం జరిగిందని ఇంటి యజమాని పోలీసులకు పిర్యాదు చేసాడు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ విజ్యువల్స్ ఆధారంగా అనుమానాస్పదమైన మహిళను గుర్తించారు..ఈవెు ఫోటోను అన్ని స్టేషన్లకు పంపించారు.. ఈమె బోరబండ పోలీస్ స్టేషన్ లో గతంలో 2 కేసుల్లో జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదల్కెన బేబీ అలియాస్ ఆరోహి(21) యువతి ని పాత నేరస్తురాలుగా గుర్తించారు.. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసుల విచారణలో సేల్స్ గర్ల్ ముసుగులో బేబీ (అరోహి) ఇంటింటికి తిరుగుతూ రెక్కీ నిర్వహిస్తూ ఇంటి యజమానులు తాళాలను షూ రాక్లు, బకెట్లు మరియు పూల మొక్కలు మరియు బాత్రూమ్‌లలో ఉంచుతున్నట్లు గ్రహించి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారించారు.జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే చిరంజీవి (30) ఇంట్లో ఈ నెల 18న ఆభరణాలు చోరికి గురియ్యాయి ఫిర్యాదు చెయగా ఫిర్యాదుదారుడి ఇల్లు తాళం వేసి ఉందని మరియు షూ రాక్‌పై హెల్మెట్ కింద ఉన్న తాళం తీసుకొని ప్రధాన తలుపు తెరిచి బెడ్ రూమ్‌లోకి వెళ్లి అల్మరా తెరిచి 22.3 తులాల బంగారు ఆభరణాలు 5 తులాల వెండి దొంగిలించినట్లు గ్రహించి పోలీసులు ఆమెను అరెస్టు చేసి 23 తులాల బంగారం,5 తులాల వెండి స్వాధీనం చేసుకున్నారు. ఆరోహి పై కేసు నవోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు బాలనగర్ డిసిపి మీడియా సమావేశంలో వెల్లడించారు.



# రేవంత్ రెడ్డి ప్రభుత్వం పచ్చి దళిత, గిరిజన వ్యతిరేకి

- కామారెడ్డి సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ
- ఈ శతాబ్దపు అతిపెద్ద అబద్ధం కాంగ్రెస్ మ్యానిఫెస్టో





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణను మళ్లీ బాగుచేసుకోవాలంటే కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిందేనని, బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని కేసీఆర్ సాకారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు చెప్పారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ పోరాడితేనే అంబేద్కర్ రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చిందన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ లో నిర్వహించిన దళిత ఆత్మగౌరవ గర్జనలో పాల్గొన్న కేటీఆర్, చేవేళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను అమలుచేయకుండా దళిత, గిరిజనులపై అణిచివేతకు పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా వదిలి పెట్టమన్నారు. జై తెలంగాణ, జై భీమ్ నినాదాలతో ప్రసంగం మొదలు పెట్టిన కేటీఆర్. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. వేములవాడ పర్యటనలో ఒక్క ప్లేటు భోజనానికి లక్షా 35 వేల రూపాయలు ఖర్చు చేసిన రేవంత్ రెడ్డి, గురుకులాల్లోని దళిత, బహుజన బిడ్డలకు వంద రూపాయలతో మంచి భోజనం ఇవ్వలేకపోతున్నాడని విమర్శించారు. గురుకులాల్లో రేవంత్ ప్రభుత్వం పెడుతున్న విషం తిని ఇప్పటికే వందలాది విద్యార్థులు చనిపోయారన్నారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నాడు లింగంపేట బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పోలీసుల చేతిలో అవమానానికి గురైన సాయిలును కేటీఆర్ ఘనంగా సన్మానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడిస్తేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులకు బుద్ధి వస్తుందన్నారు. సాయిలుకు జరిగిన అవమానం యావత్ తెలంగాణ సమాజానిది అన్న కేటీఆర్, అందుకు కచ్చితంగా బదులు తీర్చుకుంటామన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఎంతో ముందు చూపుతో అంబేద్కర్ పెట్టిన ఆ ఆర్టికల్ కారణంగానే తెలంగాణ కల సాకారం అయిందని అందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరేనని, అంబేద్కర్ ను అంత గొప్పగా గౌరవించబడిన ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళితబంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కెటిఆర్ అన్నారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ 10 లక్షల మాత్రమే ఇస్తున్నారని, తాము అధికారంలోకి వస్తే 12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క లు ప్రకటించారని గుర్తు చేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26 శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారు. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారని కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిదని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోనని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉ న్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశారని, అరకొరగా రైతు బంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని ధ్వజమెత్తారు. కెసిఆర్ రైతులకు 10,000 ఇస్తే తాము 15000 ఇస్తామని, అంతేగాక ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను 4000 చేస్తామన్నారని హామీలిచ్చిన కాంగ్రెస్ ఇప్పటికీ అమలుచేయడంలేదని విమర్శించారు. కెసిఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారు. అత్తకు 4000 కోడలు 20000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉ ంటే దాన్ని చివరకు 12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని విమర్శించారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారు. రేవంత్ రెడ్డి అపరిచితుడు సినిమాలో రాము, రెమో లాగా ప్రవర్తిస్తున్నారు. రేవంత్ ప్రభుత్వ అరాచకాలు, దారుణాల నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేది ఒక్క కేసీఆర్ నాయకత్వమేనని అన్నారు. కెసిఆర్ కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారు. కెసిఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని, రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వందమంది పిల్లలు బలి అయ్యారని కెటిఆర్ ఆరోపించారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటుకు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని విమర్శించారు. కెసిఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచస్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని, కాంగ్రెస్ పాలనలో తెర్లు ఐన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు.



# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

- ఏడాదిన్నర వ్యవధిలోనే 6 లక్షల పైచిలుకు కార్డులు పంపిణీ చేస్తాం
- సాలూర, బోధన్ లో రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్



అక్షర విజేత, నిజామాబాద్, ప్రతినిధి : అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని బోధన్ శాసన సభ్యుడు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని సాలూర, బోధన్ మండల కేంద్రాలలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ తో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సాలూరలో టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ మండలానికి చెందిన 108 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు. బోధన్ లో లయన్స్ ఆసుపత్రి మీటింగ్ హాల్ లో బోధన్ మండలానికి చెందిన 665 కుటుంబాలకు కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2.50 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే 6 లక్షల పైచిలుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమానంగా నిరుపేదలు కూడా సన్న బియ్యంతో కూడిన భోజనం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఐకేపీ, మెప్మా ద్వారా లక్ష రూపాయల వరకు రుణాలు కూడా అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ముఖ్యంగా నీటి వసతి, బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మాణానికి రూ. 22 కోట్ల నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 11,852 కొత్త రేషన్ కార్డులతో పాటు 84,232 మంది కొత్త సభ్యుల పేర్లను రేషన్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించిన కలెక్టర్, అర్హులైన వారు ఇంకనూ మిగిలి ఉంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో అనర్హులకు కార్డులు రాకుండా పకడ్బందీగా వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని హితవు పలికారు. ఆయా దశలను అనుసరిస్తూ వెంటదివెంట బిల్లులను వారి ఖాతాలలో జమ చేస్తున్నామని, ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా, లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. లీకేజీలు, ఫ్లోరింగ్ వంటి వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.



# బనిగండ్లపాడులో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో విద్యుత్ లయన్లు గృహ సముదాయాల మీద వాలి ప్రమాదం పొంచి ఉన్న దరిమెల గురువారం వైరా డివిజనల్ ఏఈ బండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాటిని తొలగించి నూతన విద్యుత్తు లయన్లు పునరుద్ధించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం అనురాధ,ఏ ఈ వీ గణేష్, లైన్మెన్ సిహెచ్ రాజేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాన్నం పిచ్చిరెడ్డి,పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ యాన్నం సత్యనారాయణ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

# మండలరజక సంఘం అధ్యక్షుడు ఎన్నికైన మవురపు రాములు కు సన్మానం




అక్షరవిజేత,చొప్పదండి
చొప్పదండి మండల రజక సంఘం అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన మావురపు రాములు ఎన్నికైన సందర్భంగా వారిని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, నెరుమట్ల మల్లేశం, చుప్ప శ్రీనివాస్, తోడేటి డేవిడ్, పత్తిపాక నరేశ్, గడమల్ల గంగారాం, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా రేషన్ కార్డులు పంపిణీ





అక్షర విజేత ఎర్రుపాలెం:
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆ దిశగా అడుగులు వేస్తూ ఎర్రుపాలెం మండలంలో పలు గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులు గురువారం ఎంసి చైర్మన్ బండారు నరసింహారావు, మండల అధ్యక్షుడు రేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు ఆయా గ్రామాలలో అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో మంజూరైన కొత్త రేషన్ కార్డులను జోరుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన అర్హులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో అందజేసినట్లు బండారు అన్నారు. మండల పరిధిలోని జమలాపురం, బంజర, మీనవోలు, ఎర్రుపాలెం గ్రామాలలో రేషన్ కార్డులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు,ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి ముగ్గులు పోయటం జరిగిందని ఇదంతా భట్టి కృషి వల్ల జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్,మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి,మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణరావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి,గుడేటి బాబురావు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు కంచర్ల వెంకట నరసయ్య,పిల్లిబోసుబాబు, షేక్ ఇస్మాయిల్ ,బాణావత్ శ్రీను,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నంద్రు బాబురావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, మొగిలి అప్పారావు, నన్నపనేని రామారావు, నంద్రుజనార్ధన్ ,కృష్ణ, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో యూరియా ఎరువులు

**- ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లాలో ఇంకనూ 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రెండు రోజులకు ఒకసారి ఎరువుల స్టాక్ జిల్లాకు వస్తోందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రైతులు కూడా తమకు పూర్తి స్థాయిలో ఎరువులు లభిస్తున్నాయని, ఎలాంటి కొరత లేదని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, రైతులు వరికి ప్రత్యామ్నాయంగా అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ పంట సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# రూరల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం

- రెండో విడతలో స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
-నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి
- నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- డిచ్ పల్లి లో రేషన్ కార్డులను పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో ఇచ్చిన మాట తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, నిరుపేదల కలలను నెరవేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని కేఎన్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 14న సీఎం రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డును పంపిణీ ప్రారంభించారని, ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు కావలసిన ప్రతి సంక్షేమం పథకలను కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తోందని అన్నారు. మన జిల్లాలో 63,500 కొత్త కార్డులు, రూరల్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు 16,116 మంజూరు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కెసిఆర్ మనుమడు ఏ బియ్యం తింటున్నాడో పేదలకు కూడా సన్న బియ్యం ఇస్తామని కెసిఆర్ చెప్పిన మాటలు అన్ని అబద్ధాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలకు, విద్యార్థులకు సన్నబియ్యం ఇస్తుందని ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇయ్యాలని, ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎక్కడ ఇవ్వలేదని విమర్శించారు. రూరల్ నిజామాబాద్ నియోజకవర్గంలో సుమారు 22 వేల ఇండ్లు అవసరం ఉన్నదని వాటన్నింటినీ కట్టించే బాధ్యత నాదని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. రెండో విడతలు ఇళ్లస్థలం లేనివారికి 75 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది, కాంగ్రెస్ పార్టీదని అన్నారు, రైతు భరోసా, బోనస్ వంటి సంక్షేమ పథకాల ద్వారా రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని అన్నారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో ఎక్కడ కూడా సన్న బియ్యం పేదలకు ఇస్తలేరని విమర్శించారు. కర్ణాటక ముఖ్యమంత్రి కామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకు పెద్దపీట వేస్తామని అన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ దేశానికి రోల్ మోడల్ గా అయిందని, సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల మొగ్గు చూపుతున్నారని, గత ప్రభుత్వం బీసీలకు 30% ఉంటే 27% తగ్గించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చిన తర్వాత బీసీ కులగన చేసి 42 శాతం రిజర్వ్ రిజర్వేషన్ ఇవ్వాలని శాసనసభలో బిల్లు పెట్టి చట్టబద్ధ కల్పించి, కేబినెట్ మీటింగ్లో ఆర్డినెన్స్ తేవడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఒక్క హామీ నెరవేరుతుందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, రైతు భరోసా రైతు, రుణమాఫీ, ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, అనేక సంక్షేమ పథకాలు అమలు అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం అని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఎన్నో అక్రమాలకు పాల్పడిందని అవన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. కేటీఆర్ మతి లేకుండా మాట్లాడుతున్నారని, కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్డీవో రాజేంద్ర కుమార్,తహసీల్దార్ సతీష్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి యోహాన్, పీసీసీ జనరల్ సెక్రటరీ నాగేష్ రెడ్డి పి సిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఐసిడిఎం ఎస్ చైర్మన్ తారాచంద్, ఎన్డిసిసి వైస్ చైర్మన్ నల్ల చంద్ర శేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డీసీసీ డెలికెట్ ధర్మగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామ్ సన్, వాసు బాబు కాంగ్రెస్ మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, నవీన్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రాంచందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్, రెవిన్యూ అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు




అక్షరవిజేత,మరిపెడ:
మరిపెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఉదయం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సీ స్కూల్ మరియు మధ్యాహ్నం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో మొత్తం 140మంది విద్యార్థులను పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వర్ష కాలంలో దోమల ద్వారా వ్యాపించే, వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, మెదడు వాపు, బోధకాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు.ఈ కార్యక్రమం లో పల్లె దవాఖాన సిబ్బంది సిరి,హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ,ప్రిన్సిపాల్ దయాకర్, సోమోజీ ఏఎన్ఎంలు రఘాన్సీ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే

**- రోడ్డు బాగు చేసి ప్రయాణికుల కష్టాలు తీర్చండి.**

**- స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి**





**రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఎన్నో సంవత్సరాలుగా సరైన రోడ్డు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్న మా బాధలు అర్థం చేసుకొని అధికారులు, నాయకులు వెంటనే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించాలని మంచాల మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆగపల్లి నుండి నోములకు వెళ్లే లింకు రోడ్డు ఎన్నో సంవత్సరాలుగా అధ్వానంగా ఉందని ప్రభుత్వానికి విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డు మొత్తం చిత్తడి చిత్తడిగా, బురదమయంగా అయ్యి కనీసం మనుషులు నడవడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని సంవత్సరాల తరబడి ఈ రోడ్డు గుండా ప్రయాణించడానికి రైతులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ప్రయాణం నరకంగా భావిస్తూ ఈ రోడ్డు గుండె వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇక్కడ పొలాలకు వెళ్లే రైతులు అనేకసార్లు క్రిందపడి గాయాలపాలై ఆసుపత్రి లో చేరిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని ప్రయాణికుల కష్టాలు తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు.



మంచాల మండలం ఆగపల్లి నుండి నోముల వరకు గల రోడ్డు సరిగా లేకపోవడంతో ఈ రోడ్డు గుండా వెళ్లే వివిధ గ్రామాల ప్రజలు చాలా రోజుల నుండి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గత 3 నెలల క్రితం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ రోడ్డు కు 4 కోట్ల రూపాయల నిధులతో తేదీ:- 19 ఏప్రిల్ 2025 న శంకుస్థాపన చేయడం జరిగింది. కానీ అప్పటినుండి ఇప్పటివరకు ఇలాంటి పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని, ఈ రోడ్డు పనులు చేపట్టడం ద్వారా ఆగపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, గున్ గల్, పెత్తుల ఇతర గ్రామాల నుండి మంచాల మండలం కు వచ్చే ప్రజలకు సులువైన మార్గం ఏర్పడుతుంది కాబట్టి ప్రభుత్వ అధికారులు వెంటనే ఈ పనులు ప్రారంభించి ప్రజల కష్టాలు తొలగేలా చూడాలని మహేందర్ డిమాండ్ చేశారు.

**బిజెపి గ్రామ అధ్యక్షులు బద్దుల మహేందర్**

## ప్రయాణికులు కిందపడి ఆసుపత్రుల పాలు అవుతున్న పట్టించుకోని ప్రభుత్వం



ఆగపల్లి నుండి నోములకు వెళ్లే రోడ్డుకు మోక్షం కలిగించాలని నిత్యం ఈ దారి గుండా వెళ్లే రైతులు రోడ్డు సరిగా లేక కంకర తేలి వర్షాకాలంలో వాన నీటితో గుంతల మయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు ఎన్నోసార్లు కిందపడి ఆసుపత్రుల పాలు అవుతున్నారని, ఈ దారి గుండా వచ్చే రైతులు, విద్యార్థులు కనీసం నడవడానికి కూడా అవకాశం లేకపోవడంతో రోజు నానా తంటాలు పడుతున్నారని గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు మొత్తం చిత్తడి చిత్తడిగా వర్షం నీటితో బురదగా మారడం వల్ల ప్రయాణికులు ఈ రోడ్డు వైపు రావడానికి కూడా భయపడి పోతున్నారని, గ్రామంలో సరైన డ్రైనేజీ కూడా లేకపోవడంతో డ్రైనేజీ నీరు మొత్తం ప్రభుత్వ పాఠశాలలోకి వెళ్తుందని దీంతో పాఠశాల విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అసలే వర్షాకాలంలో డ్రైనేజీ వాటర్ స్కూల్ ఆవరణంలోకి రావడం వల్ల విద్యార్థులు రోగాల పాలు అయ్యే అవకాశం ఉన్నాయని ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేదంటే గ్రామ ప్రజలందరూ కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని గోసుల సాయికుమార్ యాదవ్ తెలిపారు.

**బిజెపి నాయకులు, ఆగపల్లి గ్రామస్తుడు గోసుల సాయికుమార్ యాదవ్.**

# 27 న భూపాలపల్లిజిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**గణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి**



గణపురం మండలం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 27న ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ,జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి నేతృత్వంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగుతుందని,ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు హాజరవుతారని ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ,పార్టీ కుటుంబసభ్యులు,అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గణపురం మండలబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి కోరారు.

# ఖమ్మం-బోనకల్ రోడ్డు నాలుగు లైన్లుగా విస్తరణ



**అభివృద్ధి దిశగా మరో ముందడుగు..!**
**ప్రజారక్షణకు అభివృద్ధికి మార్గదర్శకుడు బట్టి విక్రమార్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన ప్రజానీకం**

అక్షర విజేత ఖమ్మం:-
ఖమ్మం నుండి బోనకల్ వరకు నడిచే ప్రధాన రహదారి నాలుగు లైన్లుగా విస్తరించబోతున్న వార్త నిస్సందేహంగా హర్షించదగిన విషయం. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ఈ రహదారిపై పందిళ్ళపల్లి వద్ద రైల్వే గోదాం ఉండడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్డు విస్తరణ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయం.చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మరియు మండల కాంగ్రెస్ నాయకులు ఈ అంశాన్ని పందిళ్ళపల్లి గ్రామ పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడం, వెంటనే ఆ ర్,బి శాఖ అధికారులను ప్రతిపాదనలు పంపాలంటూ ఆదేశించడం జరిగింది. తదుపరి హామీ పద్ధతిలో చేపట్టబోయే రోడ్ల నిర్మాణంలో ఖమ్మం-బోనకల్ రోడ్డును మొదటి ప్రాధాన్యత రోడ్డుగా ఎంపిక చేయడం జరిగింది.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం ప్యాచులు కూడా వేయని పరిస్థితిని చూసిన ప్రజలకు, నేడు ఇదే రహదారి నాలుగు లైన్లుగా విస్తరించబోతుండటం అభివృద్ధి పట్ల మరియు ప్రజా ప్రభుత్వం పట్ల నూతన నమ్మకాన్ని కలిగిస్తోంది.

# నేరాలు నియంత్రణ మరియు ప్రజల భద్రత కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ ఆసిఫాబాద్ టౌన్ సిఐ బుద్దే రవీందర్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ కాలనిలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు మొత్తం ఒక సి.ఐ,నలుగురు ఎస్ఐ లతో పాటు 30 మంది సిబ్బంది కాలనిలో సోదాలు నిర్వహించారు సుమారుగా 40 ద్విచక్ర వాహనాలు 4ఆటోలను స్వాధీనం చేసుకొని సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఆసిఫాబాద్ పట్టణ సిఐ రవీందర్ మాట్లాడుతూనేరాల నియంత్రణ ప్రజల భద్రత కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేపట్టామని అన్నారు ప్రజలను అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తమ గ్రామాల్లో కాలనీల్లో ఎక్కడెక్కడో నుండి వచ్చి కొందరు గుర్తు తెలియని వారు ఉంటారని అలాంటి వారి గురించి తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ మెసేజ్ లింక్ లపై స్పందించవద్దని అన్నారు యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ద్విచక్ర వాహన దారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా కావలి సురేష్ ఎన్నిక

**సహాయ కార్యదర్శులుగా జంగిలి ప్రవీణ్, శివరాల సూర్యం.**
**మండల సమావేశంలో కావలి సురేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సిపిఐ మండల కమిటీ**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) మండల నూతన కార్యదర్శిగా కావలి సురేష్ ని ఆ పార్టీ మండల మహా సభలో ఎన్నుకున్నారు. ఇబ్రహీంపట్నం కేంద్రంలోని ఎన్ఆర్ గార్డెన్ లో సిపిఐ పార్టీ 11వ మండల మహాసభలు నిర్వహించారు. ఈ మేరకు జరిగిన నూతన మండల కమిటీ ఎన్నికలో మండల కార్యదర్శిగా కావలి సురేష్ ని మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కావలి సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న మండల కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉన్నదని అన్నారు. కమ్యూనిస్ట్ లు నిరంతరం పేద ప్రజలకోసం అహర్నిశలు పోరాడతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం కమ్యూనిస్ట్ లు చేసిన పోరాటం మార్వాలేనిది అని అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో భూ పోరాటాలు చేసి నిరుపేదలకు భూములను, ఇంటి పట్టాలను పంచిన చరిత్ర ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పార్టీ పోరాటం మరువలేనిది అని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పొత్తు ఉన్న ప్రజల కోసం పోరాటంలో రాజి లేదని అన్నారు. పేద ప్రజలకు ఎ కష్టం వచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టులే అని అన్నారు. పేదరిక నిర్మూలనకు, పేద వారికి భూమి, ఇంటి స్థలం కోసం సిపిఐ పార్టీ తరపున శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. రాబోయే సంస్థగథఎన్నికల్లో సిపిఐ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోవటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు కావలి నర్సింహా, ఏఐటీయూసీ నాయకులు ఒరిగంటి యాదయ్య, సిపిఐ నాయకులు నిలమ్మ, శివరాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఐలా పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**ఐల ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన**



అక్షర విజేత పటాన్చెరువు
పటాన్చెరు డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు ఐలా ప్రతినిధులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులతో కలిసి పటాన్చెరు పట్టణ పరిధిలోని ఐలా పారిశ్రామికవాడలో పర్యటించారు. ప్రధానంగా పరిశ్రమలకు తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో ఈదురు



గాలుల మూలంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం మూలంగా విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయని.. నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితో పాటు పారిశ్రామిక వాడలో నూతన రహదారుల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పారిశ్రామికవాడలో నూతన విద్యుత్ లైన్లతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా లైన్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో డిఈ భాస్కర్ రావు ను ఆదేశించారు. అతి త్వరలో హెచ్ఎంటిఎన్ అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పారిశ్రామిక వేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర రావు, ఐలా ప్రతినిధులు రంజిత్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు, పిల్లలకు ఎల్లవేళలా అండగా భరోసా కేంద్రం

**పోలీస్ కమిషనర్ వెల్లడి**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బాధిత మహిళలకు, పిల్లలకు సహయం మెరుగైన సేవలు అందిస్తూ భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని , అవసరమైతే భరోసా కేంద్రం సేవలను మరింత విస్తరించి, బాధితుల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీస్ కార్యాలయం యందు భరోసా కేంద్రంలో నమోదైన పోక్సో, రేప్ కేసులలో ఏడు మంది బాధిత పిల్లలకు, మహిళలకు భరోసా కేంద్రంతరపున చెక్కులను చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా మహిళలకు మనో-ధైర్యం, న్యాయం అందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యాలలో ఒకటని అన్నారు. ఈ రోజు బాధిత మహిళలకు వారి పిల్లలకు ఆర్థిక సాయం కోసం భరోసా కేంద్రం తరపున చెక్కులు అందజేయడం ద్వారా వారి పునర్వాసానికి మనదైన తోడ్పాటు అందించినందుకు సంతృప్తిగా ఉందని అన్నారు. ప్రతీ మహిళాలు, పిల్లలు భద్రతగా, గౌరవంగా జీవించాలన్నదే మా అభిలాష భరోసా కేంద్రం సేవలను మరింత విస్తరించి, బాధి-తుల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ జి. రోజా, లీగల్ అడ్వయిజర్ దయాణ గీతిక, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పుష్పావతి, మౌనిక, సవిత, ఎ.ఎన్.ఎమ్లు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు "దోస్త్ అడ్మిషన్ స్పెషల్ ఫేజ్" జూలై 31 వరకు అవకాశం

**కళాశాల ప్రధాన అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.రాధిక**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరుటకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి, కమిషనర్ కళాశాల విద్య వారు జూలై 31 వరకు స్పెషల్ ఫేజ్ అవకాశం కల్పించారు. కావున విద్యార్థులు ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేసుకుని వారు, అలాగే రిజిస్ట్రేషన్ చేసుకుని సెల్ఫ్ రిపోర్ట్ చేసుకోని వారు దోస్త్ ద్వారా జూలై 31 వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో చేరుటకు విద్యార్థులు మొదటి ప్రాధాన్యత కళాశాలకు ఇవ్వాలని తెలిపారు. వీరికి ఆగస్టు 3వ తేదీ సీట్లు కేటాయించబడతాయి. విద్యార్థులు ఈ అవకాశమును వినియోగించుకోవాలని కోరారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ



అక్షర విజేత ఖమ్మం టౌన్:-
ఖమ్మం నగరం చెందిన సిపిఎం పార్టీ కార్యకర్త నాగులు మీరా కి సిపిఎం పార్టీ 52 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం మాట్లాడుతూ నాగుల్ మీరా గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే నా అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు గత సంవత్సర కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరిమేతమైనాడు ఈ విషయాన్ని 52 వ డివిజన్ పార్టీ స్థానిక ప్రముఖుడైన సుభాష్ సహకారంతో రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఇప్పించడం జరిగింది సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడ పట్ల సుదర్శన్ దాత సుభాష్ గారు సిపిఎం నాయకులు ఎస్కే చిన్న హుస్సేన్ ఏఎం రెడ్డి సిహెచ్ భద్రం ఎస్ కే పెద్ద హుస్సేన్ ఎస్కే షఫీ ఎస్ కే బుడెన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో కురుస్తున్న భారీ వర్షాలు నేపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ తెలియజేశారు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
తెలంగాణ రాష్ట్ర వాతావరణ శాఖ రానున్న మరో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని సూచించింది ఈ వర్షాల నేపద్యం లో ప్రజలు అందరూ అవసరం ఉంటే తప్ప బయటకు రావద్దు ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లలు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలి అని అన్నారు.మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ఇబ్బందులు కలిగితే ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులకి తెలియచేయాలనీ దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ యూ మండల అధ్యక్షులు ఆత్రం గోవింద్ రావు ఉపాధ్యక్షులు ఆత్రం దౌలత్ రావు జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెందోర్ ప్రకాష్ మాజీ ఎంపీటీసీ హైమద్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీయొద్దీన్ సుద్దాల శ్రీనివాస్ రాథోడ్ రమేష్ దండుగుల మహేష్ అయ్యుబ్ ఆశపల్లి తాజా మాజీ రాథోడ్ రాందాస్ కాయ్యుమ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు సుద్దాల ఆనంద్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు

## భూ పోరాటాల పురుటిగడ్డ పేట సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

### పేట కేంద్రంగా ఉద్యానవన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి



అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఎన్నో ఉద్యమాలు, భూ పోరాటాల పురిటిగడ్డ అశ్వారావుపేటఅని.ఆ ఉద్యమస్ఫూర్తితో నేటి నుండి రెండు రోజుల పాటు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలుజరుగుతున్నాయని. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష అన్నారు. శుక్రవారం మహాసభలు జరిగే శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లోఆయన విలేకరులతో మాట్లాడుతూ. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి.వేలాది ఎకరాలుపేదలకు.పంచిన చరిత్ర సిపిఐది అన్నారు.ఎన్నో ఇండ్ల కాలనీలో సిపిఐ ఆధ్వర్యం.వెలిశాయని.ఇంకా వందలాది ఎకరాల ప్రభుత్వం భూమి బినామీల పేరట ఉందని.వాటి పై త్వరలో కార్యచరణ నిర్వహిస్తాన్నారు.జరిగే మహాసభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి కేనారాయణతో. సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరరావు. కొత్తగూడెం ఎంఎల్ఎ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు. ఎంఎల్సి నెల్లికంటి సత్యం, బొల్లోజు అయోధ్య, వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్కుమార్ తోపాటుతదితరులు.హాజరవుతున్నారని.ఈ మహాసభల వేదికగా 38 అంశాలపై తీర్మాణాలుచేస్తారని.చెప్పారు. ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ఈ జిల్లాలో ఉన్నప్పటికీజిల్లాకు అన్యాయం జరుగుతోందని.జిల్లాలోని ప్రతీ మండలానికి సీతారామ సాగు నీరు ఇవ్వాలని.డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి న్యాయం చేయాలని.ఎంఎల్ఎ కూనంనేని కోరడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు.జిల్లాలో విలువైన ఖనిజ సంపద,సహజ వనరులు, జలాలు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమని, జిల్లాపై పాలకులకు సవతితల్లి ప్రేమ చూపారని.ఆవేదనవ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంతో సిపిఐ పొత్తు ఉన్నందున జిల్లాలో ప్రతీ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు.వీలు కలుగుతుందని.ఇందులో భాగంగా కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగిందన్నారు.ఇది ప్రపంచంలోనేరెండోదిఅని, ప్రపంచదేశాలనుండిచదువుకునేందుకు. అనేక మంది ఇక్కడికి తరలిరానున్నారని చెప్పారు. సిపిఐ పోరాటాల ఫలితంగా పోడు భూములకు పట్టాలు వచ్చాయని, ఇంకా 1.02 లక్షల ఎకరాలకు పట్టాలి రావాల్సి ఉందని, దీనిని ఈప్రభుత్వం పరిష్కరించాలని. కోరారు. రాష్ట్ర, జిల్లా, స్థానిక సమస్యల పరిష్కారానికి సిపిఐ కార్యచరణ చేయబోతోందని చెప్పారు. అశ్వారావుపేట కేంద్రంగా ఉద్యానవన యూనివర్సిటీ, ఆర్టిసి డిపో ఏర్పాటుతో పాటు నూతన బస్టాండ్ను నిర్మించాలని, పోలీస్ సబ్ డివిజన్, రెవెన్యూ డివిజన్ ప్రకటించాలన్నారు. అశ్వారావుపేట నుండి జిల్లా కేంద్రానికి రహదారులు అనుసంధానం చేయాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇరు రాష్ట్రాలు చర్చించుకుని పెద్దవాగు ప్రాజెక్టును పునరుద్ధరించాలన్నారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరాంకితం అవుతోందని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చాలని, అలా కాని పక్షంలో హామీల అమలుకై పోరాటబాట తప్పదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, నరాటి ప్రసాద్, జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ,ఉప్పుశెట్టి రాహుల్, వేల్పుల మల్లిఖార్జున రావు, అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్.సాయి, అజిత్, సయ్యద్ రజ్వి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా



అక్షర విజేత, చొప్పదండి

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా – సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మంగళపల్లి గ్రామంలో గ్రామ ఇంచార్జి గుర్రం రాజేందర్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు ఒరుగుల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. తదుపరి ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో మంగళపల్లి గ్రామాభివృద్ధికి పాటుపడతామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరీ మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేంర్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతి రెడ్డి, మన్మోహన్ రెడ్డి, ఎవన్ రెడ్డి, బడుగు నరేష్, బడుగు పద్మ నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్,ముద్దసాని రంగన్న, మునిగాల చందు, నెరుమట్ల మల్లేశం, మావురపు రాములు, కడారి శంకర్, చుప్పశ్రీనివాస్, పెరుమాండ్ల రవి, పత్తిపాక నరేశ్, ఈర్ల స్వామి, తోడేటి డేవిడ్, రవీందర్ రెడ్డి, సత్తు శ్రీనివాస్, కోలపురి శ్రీకాంత్, ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, కళ్యాణపు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, కొట్టె చందు, నూనె చందు, బల్మూరి సత్యనారాయణ రావు, బొడిగె తిరుపతి, తోడేటి విద్యాసాగర్, దుంపల ఐలెందర్, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు అభ్యర్థులు కరువు


### ఎన్నికలకు వెళ్లాలంటే జంకుతున్న కాంగ్రెస్
### అబద్దాపు హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం పై తెలంగాణా ప్రజలు గుర్రుగా ఉన్నారు
### తెలంగాణా కు బిఆర్ఎస్ యే శ్రీరామ రక్ష
### చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్



అక్షర విజేత,చొప్పదండి:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని చొప్పదండి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ భరోసానిచ్చారు.శుక్రవారం, చొప్పదండి మండల అధ్యక్షులు వెల్మల శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన, పట్టణ,మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ జెండా ఎగురా వేసి, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు.భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించ లేకపోతోందని,వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని, ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది అని, ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు.ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్దం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు.కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణలకు సూచించారు.వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో చొప్పదండి మండలంలో మెజారిటీ సీట్లు గెలిచేవిధంగా ప్రణాళికలు సిద్దం చేయాలని, సమిష్టి గా కలసికట్టుగా పని చేయాలని ఆయన పార్టీ నేతలకు, కార్యకర్తలకు సూచించారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్



అక్షర విజేత మరిపెడ:–

మరిపెడ మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియం లో నూతన ఆహార భద్రత రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలుస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.అయితే గతంలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో పేదల పట్ల తీవ్ర అన్యాయం జరిగిందని,10 సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. "పేదలు ఎన్నిసార్లు మొర పెట్టినా ప్రభుత్వం స్పందించలేదని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కష్టాలను గమనించి, వారికి సహాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని అని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, మాజి ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

### స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ



అక్షర విజేత ,గణపురం:

గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని గణపేశ్వరాలయం కోటగుళ్లలోశ్రావణ మాస మొదటి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు చీరే సారే, ఓడి బియ్యం సమర్పించి పూజలు నిర్వహించారు.అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు.

## రాంపూర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాంలను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : డిచ్ పల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో రాంపూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండడానికి గోదాములను నిర్మించడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎన్ డి సి సి చైర్మన్ రమేష్ రెడ్డి, ఎన్ డి సి సి వైస్ చైర్మన్ నల్ల చంద్ర శేఖర్ రెడ్డి, ఐ సి డి ఎం ఎస్ చైర్మన్, రాంపూర్ సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్,పీసీసీ డెలికేట్ శేఖర్ గౌడ్, డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్ గౌడ్, డిచ్ పల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచెటి గంగాధర్, వాసు బాబు ధర్మ గౌడ్, శ్యామ్ సన్, ఎన్ డి సి సి అధికారులు, రాంపూర్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



అక్షర విజేత రాజేంద్రనగర్

రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఓ హోటల్ యజమాని నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఏసీబీ అధికారులు చాలా యాక్టీవ్ పనిచేస్తున్నారు. అవినీతి తిమింగలాలను ఏరిపారేస్తున్నారు.కొన్నిరోజుల క్రితమే ఈ క్రమంలోనే మరో భారీ అవినీతి తిమింగలం పట్టుబడటం హాట్ టాపిక్గా మారింది.

# రాష్ట్ర మున్నూరుకాపుసంఘం కార్యనిర్వాహక కార్యదర్శి జంగిలి శ్రీనివాసరావు



అక్షర విజేత, గణపురం:
గణపురం మండల కేంద్రానికి చెందిన జంగిలి శ్రీనివాసరావును రాష్ట్ర మున్నూరుకాపు సంఘము కార్యనిర్వాహ కార్యదర్శిగా రాష్ట్రా మున్నూరుకాపు సంఘము గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, రాజసభ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు పుట్టాం పురుషోత్తమ్ రావు, నియామక పత్రం శ్రీనివాసరావు కు అందించారు. అనంతరం పురుషోతమ్ రావు మాట్లాడుతూ సంఘానికి ఎంతో సమయం వెచ్చినించి పాటుపడే వ్యక్తి శ్రీనివాసరావు అని అన్నారు. అందరు కులం కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు.ఇట్టి కార్యక్రమం లో మాజీ విప్ వినయభాస్కర్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

### 2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



అక్షర విజేత పటాన్చెరు
నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, పాండు, కాశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నర్సారెడ్డి పై దుష్ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### - దామరకుంట గ్రామ కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత గజ్వేల్ :
జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కొన్ని మాటలను సోషల్ మీడియాలో ఎడిట్ చేసి వక్రీకరించడం సిగ్గుచేటు అని వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజు దామరకుంట గ్రామ కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సారెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఇతర పార్టీలకు లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.నర్సారెడ్డి చైర్మన్ పదవిని సైతం పూర్తిగా వదిలేసిన వ్యక్తి అని,గ్రామస్థాయి నుంచి మండల స్థాయి,జిల్లా స్థాయి నుంచి గజ్వేల్ ఎమ్మెల్యేగా ఎలక్షన్లలో గెలుపొందారు.అదేవిధంగా నర్సారెడ్డి పదవి లేకపోయినా ప్రతినిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేసే వ్యక్తి అని అన్నారు.అలాంటి మా నాయకుడు నర్సారెడ్డిని విమర్శిస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరించారు.

# త్వరలో అన్ని మండలాలలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ.

### కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మదుపు వెంకటేష్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
తెలంగాణ రాష్ట్రంలో జూలై 25 తేదీ నుండి ఆగస్టు 10వ తేది వరకు అన్ని మండల కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీని కోసం పేద ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మాకంగా ప్రారంబించిన అనంతరం 7 లక్షల పైగా కొత్త రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షులు మదుపు వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇప్పటికే ఉన్న కార్డులలో కుటుంబ సభ్యులను జోడించడం లాంటి పనులు ఎప్పటికప్పుడు నిరంతర ప్రక్రియ లాగా ప్రభుత్వం ఏర్పరచడం, రేషన్ కార్డు పై ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడం పట్ల నిరుపేద ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ఇలా... ప్రయాణం సాగేదెలా...?

### బురద రోడ్డుతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



అక్షర విజేత బిచ్కుంద
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని కోర్టు నుండి మిషన్ కల్లాలి గ్రామానికి వెళ్లే దారిలో రోడ్డు అధ్వానంగా తయారయింది. చిన్నపాటి వర్షానికే రోడ్డంతా గుంతలు గుంతలుగా ఏర్పడి వర్షపు నీటితో నిలువ ఉ ండడంతో, ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుంది. ఈ రోడ్డుపై ప్రయాణించడానికి ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా తయారయిందని, రోడ్డుపై వర్షపు నీరు, బురద ఉండడంతో ప్రయాణం మరింత క్లిష్టమవుతుందన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళనకు గురి చెందుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని అధికారులకు ఆదేశించాలని వారు కోరుతున్నారు.

# అక్షర విజేత కథనానికి స్పందన

### బోరును రిపేర్ చేయించిన మున్సిపల్ అధికారులు




అక్షర విజేత బిచ్కుంద
అక్షర విజేతలో ప్రచురితమైన “నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నాం కాలనీవాసుల ఆవేదన” అనే కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. బిచ్కుంద మండల కేంద్రంలోని కుమ్మరి గల్లీలో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నాం కాలనీవాసుల ఆవేదన గురువారం నాడు అక్షర విజేత దినపత్రికలో ఒక కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిష్ నర్ హయ్యూమ్ స్పందించి శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో బోరు రిపేరు చేయించి నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బిచ్కుంద మండల కేంద్రంలో ఎక్కడ నీటి సమస్య ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలియచేశారు. దీంతో కాలనీవాసులు మున్సిపల్ అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు.

# బిచ్కుంద మండల ప్రజలు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై మోహన్ రెడ్డి

### అత్యవసర సమయం ఉంటే తప్ప ఇంటి నుండి బయటకు రాకూడదు



అక్షర విజేత బిచ్కుంద
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల ప్రజలు ప్రస్తుతం కొనసాగుతున్న భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు స్తంభాలను,విద్యుత్ వైర్లను, ట్రాన్స్ఫార్లను తాకకుండా ఉ ండాలన్నారు. డ్రైనేజీలను చూసుకొని నడవాలని, ఉధృతంగా ప్రవహించే చెరువులు వాగుల వద్దకు వెళ్ళవద్దని హెచ్చరించారు. వ్యవసాయ తదితర పరిసర ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని, పాత గోడలు పాత ఇండ్లు కూలిపోయే పరిస్థితి ఉంటే ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. మత్స్యకారులు ఉదృతంగా ఉన్న చెరువుల, వాగుల వద్ద చేపలు పట్టడానికి వెళ్లవద్దన్నారు. అత్యవసర సమయం ఉంటే తప్ప ఇంటి నుండి బయటకు రాకూడదని తెలిపారు.

# ఘనంగా పోచంపల్లి బ్యాంక్ ఇబ్రహీంపట్నం బ్రాంచ్ ప్రారంభోత్సవం

### ఇబ్రహీంపట్నంలో 12వ బ్రాంచ్ ను ప్రారంభించిన బ్యాంక్ చైర్మన్ తడక రమేష్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 12వ బ్రాంచ్ ను ఇబ్రహీంపట్నంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఈ ప్రాంతంలో నేషనల్ బ్యాంక్ లకు ధీటుగా పోచంపల్లి బ్యాంకును ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అని రానున్న రోజులలో పోచంపల్లి బ్యాంక్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేయాలని కోరుతూ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ కి, కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ పోచంపల్లి బ్యాంకు వ్యవస్థను మొదటి బ్రాంచ్ ను ఫౌండర్ చైర్మన్ కొంగరి భాస్కర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాడు ఏర్పాటైన బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ 11 బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకొని, నేడు 12వ బ్రాంచ్ ను ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. త్వరలో మరికొన్ని ప్రాంతాలలో పోచంపల్లి బ్యాంకులను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ప్రజలకు కష్టమైన సేవలను అందించడంలో పోచంపల్లి బ్యాంకు ముందు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో సీత



శ్రీనివాస్, వైస్ చైర్మన్, భారత రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్లు వెంకట సుబ్రహ్మణ్యం, హరిశంకర్, రమేష్, వేణు, కావ్య, భార్గవి, ఎల్లస్వామి, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ప్రమాదాలు సంభవించవచ్చు..ఎస్సై రమేష్ కుమార్

అక్షర విజేత ఎర్రుపాలెం:
గత కొద్దిరోజులుగా మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలు అనారోగ్యాలపాలై పలు ప్రమాదాలు సంభవించవచ్చునని,మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎర్రుపాలెం ఎస్సై ముద్దిన రమేష్ కుమార్ పలు సూచనలుచేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని, పిల్లలను ఎట్టపరిస్థితుల్లోనూ బయటకు పంపించవద్దని వారి యెడల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ఎడతెరిపిలేని వానల




వల్ల అంటువ్యాధులు సంక్రమించవచ్చునని, భారీవర్షాల వల్ల వాగులు, వంకలు పొంగి రోడ్లన్నీ జలమయం అయ్యి రవాణా మార్గం అస్తవ్యస్తంగా తయారవడం మూలంగా ప్రమాదాల సంభవించ వచ్చునని దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణాలు చేయాలని వర్షాలు తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు

# రాయికల్‌లో 45.5 లక్షల రూ:ల అభివృద్ధి కార్యక్రమాలు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



అక్షరవిజేత, రాయికల్:
రాయికల్ పట్టణ కేంద్రంలో పద్మశాలీ సంఘ భవనములో జరిగిన కార్యక్రమంలో రాయికల్ పట్టణం, మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు సీ.ఎం. సహాయనిధి ద్వారా మంజూరైన 9 లక్షల రూ:ల విలువైన చెక్కులు, షాది ముభారక్ పథకం కింద మంజూరైన 4 లక్షల రూపాయల విలువైన 4 చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.అదే విధంగా పట్టణంలోని పటేల్ రోడ్ నుండి వీరాపూర్ రోడ్ వరకు వాటర్ సప్లై పైప్ లైన్ పనులకు 12.50 లక్షలు, డివైడర్ అభివృద్ధి పనులకు 20 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి.
- మహిళలకు అవగాహన కల్పించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు.
- నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.







అక్షర విజేత ఖమ్మం:ః–
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హోమియో వైద్యశాల, తెలంగాణ వైద్య ప్రధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, యునాని వైద్యశాలలను తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, సి.హెచ్.ఓ, కంటి, దంత పరీక్షలు చేయు గది, ఎన్.సి.డి. క్లీనిక్, మహిళ, పురుషుల ప్రత్యేక ఇన్ పేషంట్ వార్డ్ లను పరిశీలించారు. అసుపత్రిలో పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలను స్వయంగా కంప్యూటర్ లో పరిశీలించారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జర్వం, ఏదైనా లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుకుండా, వాటిని తగ్గించేందుకు ఆశాలు, వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి సభ



అక్షర విజేత ఖమ్మం:ః–
స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా వర్ధంతి సభ ను నిర్వహించడం జరిగింది. జాషువా సాహిత్య వేదిక ఖమ్మం మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆచార్య చేకూరి రమేష్ సభాధ్యక్షునిగా అలాగే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఆలేటి పరంజ్యోతి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గుర్రం జాషువా జీవితం ఆదర్శప్రాయం అనుసరణీయం ఆయన పేదరికం, కులమత బేధాలు వలన ఎన్నో బాధలు అనుభవిస్తూ పిరదౌసి, గబ్బిలం లాంటి మహో కావ్యాలను రచించారు అని ఆయన సాహిత్య సేవలను కొనియాడినారు,మరొక ముఖ్య అతిథి తెలుగు అధ్యాపకులు,కవి నయీమ్ పాషా మాట్లాడుతూ గుర్రం జాషువా జీవితం ఆయన పడినటువంటి వివక్షత గురించి వివరిస్తూ ఆయన రాసిన కావ్యాలలో కొన్ని పద్యాలను వివరిస్తూ విద్యార్థులను చైతన్యవంతం చేసినారు, మరొక ముఖ్య అతిథి కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఏ జే రామారావు మాట్లాడుతూ జాషువా జీవితం గురించి ఆయన జీవిత విశేషాలు గురించి పిల్లలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్ ఐ ఓ విశ్వేశ్వరరావు మరియు తెలుగు విభాగం హెచ్ ఓ డి ప్రొఫెసర్ చేకూరి రమేష్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు మరియు అతిథి అధ్యాపకులు పేరెల్లి శ్రీను మరియు డాక్టర్ రామారావు గంజికుంట్ల కె గాయత్రి మరియు ఎమ్ సింధు పాల్గొన్నారు.



# 24 డివిజన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సొంతింటి కల పట్టాలు పంపిణీ


### 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి.



అక్షర విజేత ఖమ్మం:ః–
సొంత స్థలం ఉండి అర్హులైన ప్రతి పేదవాడు సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలనే కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేయబోతుంది మంత్రి తుమ్మలనాగేశ్వరావు ఆదేశాల మేరకు దీనికి సంబంధించిన పట్టాలను బోనకల్ క్రాస్ రోడ్ ఆఫీస్ నందు స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపుమురళి చేతుల మీదుగా 15 మంది లబ్ధిదారులకు అందజేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అభయహస్తంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద కొత్తగా ఇల్లు నిర్మిచుటకు రూ.5,00,000/- ఆర్థిక సహాయం (పూర్తి సబ్సిడితో ) మంజూరు చేయడమైనది . ఈ మంజూరు ఉత్తర్వులు అందిన 45 రోజుల లోపు ఇంటి నిర్మాణము పనిని మొదలు పెట్టి సంవత్సరములోపు ఇంటిని పూర్తి చేసుకోవలి , ఇంటి నిర్మాణము 400 చదరపు అడుగుల విస్తీర్ణము తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా ఆర్ సి సి స్లాబుతో నిర్మించుకోవాలి , రెండు గదులతో పాటు వంట గది , మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించాలి , తదుపరి లబ్దిదారుడు అనర్హతగా తేలినా , నిభందనలకు విరుద్దముగా ఇల్లు నిర్మించినట్టు తేలినా ఇంటి మంజూరును రద్దు చేస్తూ అప్పటి వరకు చెల్లించిన బిల్లుల మొత్తము . ఆర్.ఆర్ చట్ట ప్రకారము తిరిగి వసూలు చేయబడుతుంది , ఇంటి నిర్మాణమునుకు మంజురైన రూ.5,00,000/- లకు ఈ క్రింద చూపబడిన నిర్మాణ దశలలో లబ్దిదారునకు బిల్లులు చెల్లించబడతాయి . మొదటి బిల్లు బేస్మెంట్ నిర్మించిన తర్వాత 1,00,000/- రూపాయలు , రెండవ బిల్లు గోడలు కట్టిన తర్వాత 100000/- రూపాయలు , మూడవ బిల్లు స్లాబ్ వేసిన తర్వాత 200000/- రూపాయలు చివరి బిల్లు ఇంటి నిర్మాణం పూర్తి అయినా తర్వాత 100000/- రూపాయలు (మరుగుదొడ్డి , ప్లాస్టరింగ్ , తలుపులు అమర్చిన తర్వాత వస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , నాగాటి చంద్రశేఖర్ , రేఖ లక్ష్మణ్ , వరద వెంకన్న ,సురపనేని సురేష్, పోలూరి నాగార్జున , మునిశెట్టి మహేష్ , సూరపనేని సురేష్ , మహిళా నాయకురాలు రేఖ భార్గవి , మరికంటి అనుష , జోయ , పొనుగోటి స్వప్న తదితరులు పాల్గొన్నారు .

# అన్ని వర్గాల సంక్షేమంకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

### - జగిత్యాల ఎమ్మెల్యే ఎం.సంజయ్ కుమార్



అక్షర విజేత, రాయికల్ :
రాయికల్ పట్టణంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రాయికల్, మహితాపూర్ గ్రామాలకు చెందిన 80 మంది కల్లుగీత కార్మికులకు 100% సబ్సిడీతో "కాటమయ్య రక్షణ కిట్లు" పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .బీసీ సంక్షేమశాఖ అధికారి సునీత, ఎక్సైజ్ సి.ఐ.సర్వేశ్వర్,పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి,రాజీ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,ఎనగందుల శ్రీనివాస్, విఠల్,కోల శ్రీనివాస్, రవీందర్ రావు,గంగారెడ్డి, పడిగేల రవీందర్ రెడ్డి,నారాయణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,తిరుపతి గౌడ్,అనుపురం శ్రీనివాస్ గౌడ్,రాజేశంగౌడ్,అధికారులు,గౌడ సంఘం నాయకులు పట్టణనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం : డాక్టర్ అనూష

### రక్తదానం చేసిన అమర్నాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది
రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానం చేయడం ద్వారా ఆ రక్తం ప్రాణపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతుందని అమర్నాథ్ మల్టీ స్పెషలిటీ చైర్పర్సన్, జనరల్ సర్జన్ డాక్టర్ అనంతుల అనూష అన్నారు. శుక్రవారం అమర్నాథ్ మల్టీ స్నెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో ఆసుపత్రి సిబ్బంది 20మందిచే రక్తదానం చేయించి ఆ రక్తాన్ని సాయి బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షకాలం కావడంతో సీజనల్ వ్యాధుల్లో భాగంగా డెంగ్యూబారిన పడే వారికి ప్లేట్లేట్లు పడిపోయే అవకాశముందని అలాంటి వారి కోసం ముందుగా రక్తాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. ఆపదలో రక్తం కావాలంటే దొరకదు కాబట్టి తాము ముందుగా తమ సిబ్బందితో రక్తదానం చేయించి అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరమున్న వారు సాయి బ్లడ్ బ్యాంకు ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్ నాయక్, డాక్టర్ జి.రాగినితో పాటు ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు ఉచిత ఫిజియోథెరపీ సేవలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండల విద్యా వనరుల కేంద్రం భవిత కేంద్రంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ప్రతి గురువారం, శుక్రవారం ఉచిత ఫిజియోథెరపీ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. 1 నుంచి 18 సంవత్సరాల వయసు గల దివ్యాంగులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్తమంలో ప్రధానోపాధ్యాయులు సతీష్, స్వరూప పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ మైనారిటీ పాఠశాలలో ఎంపిడీఓ తనిఖీ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం బలగల పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల -1లో శుక్రవారం ఎంపీడీఓ కోట ప్రసాద్ పర్యవేక్షణ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, వంటగది, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందో లేదో పరిశీలించారు. నిత్యావసర వస్తువుల సరఫరా, మంచినీటి ప్లాంట్ పనితీరు కూడా ఆమె తనిఖీ చేసింది. ప్రిన్సిపాల్ రూమీ ఫాతిమా, చంద్రశేఖర్ ఏపిఓ, కార్యదర్శి హరీష్ పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓగా స్వప్న బాధ్యతల స్వీకరణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ హెచ్ వోగా స్వప్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐగా ఉన్న స్వప్నకు ఎస్ హెచ్ ఓ గా పూర్తి స్థాయి లో బాధ్యతలు ఇస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని రోజుల క్రితం ఎస్ హెచ్ ఓ గా పనిచేసిన దిలీప్ కుమార్ సలాబాత్ పూర్ చెక్ పోస్టుకు బదిలీ చేయడంతో గత కొన్ని రోజులుగా ఇంచార్జి ఎస్ హెచ్ గా సుశ్మిత వ్యవహరించారు. ఎన్ ఫోర్స్ మెంట్ సి ఐ గా ఉన్న స్వప్న కు ఎస్ హెచ్ ఓ గా ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె స్థానంలో టాస్క్ ఫోర్స్ సీఐగా పనిచేస్తున్న విలాస్ ను ఏఈఎస్ గా అదనపు బాధ్యతలు ఇస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# "అది కుక్క కాదు, మేక"గా నిర్ధారణ చేసిన తాజా ఢిల్లీ హైకోర్టు తీర్పుని స్వాగతిద్దాం

**-ఇఫ్టూ ప్రసాద్ (పి పి )**

**-మనుషుల్ని కరిచే పిచ్చికుక్కగా దేశప్రజల మనస్సుల్లో చిత్రించిన ఆ నేరం మాటేమిటి?**

**-నిజాముద్దీన్ మర్కజ్ లో తబ్లిగి జమాతే మత సభ కరోనా వ్యాప్తికి పన్నిన కుట్రగా మోపిన కేసును ఢిల్లీ హైకోర్టు గురువారం కొట్టివేసిన సందర్భంగా ఓ ప్రతిస్పందన %ఒ% వ్యాఖ్య.**

అక్షర విజేత ఖమ్మం:ు-

అది 24-3-2020 తేదీ! ఆ రాత్రి మోడీ లాక్ డౌన్ ప్రకటన ప్రసారమైనది. అంతవరకూ సోకని కరోనా భయాన్ని మనలో పుట్టించింది. మబ్బులు లేకుండానే కుంభవర్షం, ఉరుములు లేకుండానే పిడుగులు చందంగా లాక్ డౌన్ వేసింది. భయం గుప్పెట్లోకి దేశం వెళ్ళింది. ఒక ఊరుకు మరో ఊరు మనుషులు వెళ్లే పరిస్థితి లేదు. ఓ వీధి వాళ్ళు మరో వీధి వెళ్లడం నేరమై పోయింది. పొరుగు ఇళ్లకి వెళ్లే స్థితి లేదు. మనిషికి మనిషే శత్రువైన స్థితి! అంబానీ, ఆదానీ వంటి కార్పొరేట్ల మీడియా పై ఆధారపడే స్థితి! పనులు ఏవీ, కాలక్షేపమైనా, అది మత్తు పదార్థమైనా వృధా కార్యమైనా మిగిలిన వెంటిలేషన్ కార్పొరేట్ మీడియా! సరిగ్గా ఆ సమయంలో...

బ్రేకింగ్ న్యూస్!
హార్ట్ బ్రేకింగ్ న్యూస్!
మైండ్ బ్రేకింగ్ న్యూస్!
ఇప్పుడే అందిన వార్త!
అదిగిదిగో పెద్దపులి!
ఇదిగిదిగో దాని తోక!
ఇదీ గోదీ మీడియా తీరు!

తమ చెప్పుచేతుల్లోని టీవీల ఎదుట దేశ ప్రజల్ని అంబానీ, ఆదానీ వంటి కార్పొరేట్లు కూర్చోబెట్టి భయపెడుతోన్న పాడు కాలంలో ఇలా రక్తి కట్టించే శీర్షికలతో చెత్త వార్తల్ని దేశ ప్రజల మెదళ్ళల్లోకి ఎక్కిస్తూ గోదీ మీడియా బుర్రల్ని ఎలా ఖరాబు చేసిందో తెలిసిందే! మీడియా ఛాంబర్లే ఉగ్ర శిబిరాలై ముస్లిమ్స్ పైకి హిందువుల్ని రెచ్చగొట్టిన తీరుతెన్నులు తెల్సిందే! నిజాముద్దీన్ మర్కజ్ లో తబ్లిగి జమాతే మత సమ్మేళనమే నేరకుట్రగా, నిర్వాహకులు కరోనా వ్యాప్తిదార్లుగా ఎలా ఊదరగొట్టారో తెల్సిందే! కోవిడ్ వ్యాప్తికి పన్నిన కుట్రగా ఈవిగో సాక్ష్యాలు, అల్లదిగో ఆధారాలంటూ అర్ణవ్ గోస్వామి గాడిద అరుపులు తెల్సిందే! ఆకస్మికంగా లాక్ డౌన్ విధించడమే సమకాలీన చరిత్రలో ఓ పరమ కుట్ర! 2020 జనవరి చివరలో ప్రపంచ ఆరోగ్య సంస్థ కరోనాపై తొలి హెచ్చరిక చేసినా నిర్లక్ష్యం చేసిన తీరే ఒక పెద్ద కుట్ర! గుజరాత్ లో ట్రంప్ సమ్మేళనం వరకూ... మధ్యప్రదేశ్ లో ప్రభుత్వ మార్పిడి వరకూ... ఎన్ ఆర్ సి వ్యతిరేక ఉద్యమ క్రూర అణచివేత కోసం ఈశాన్య ఢిల్లీలో కుట్ర పన్నే వరకూ... కోవిడ్ నివారణ చర్యల్ని నిర్లక్ష్యం చేయడం కుట్ర! రోజు కూలోళ్ళు కూలికి వెళ్ళకుండా 21 రోజులు ఇళ్లల్లో బందించడం కుట్ర! పొలాలు, హలాలు, దుక్కి, సాగు, కొడవళ్ళు, సైరన్లు, రైళ్లు, బస్సులు, ట్రక్కులు, మగ్గం, పగ్గం బంద్ చేసి కొవ్వొత్తులు వెలిగించి చప్పట్లు కొట్టించడం పెద్ద కుట్ర! పసిపిల్లలకి పాలపొడి సైతం అందకుండా ఇళ్లల్లో బంధించి కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలు ఇవ్వడం కుట్ర! 140 కోట్ల మంది ప్రజల్ని చీకటి జీవితాల్లోకి నెట్టి, కార్పొరేట్ల కోసం కరోనా చీకటి కాలంలోనే మూడు వ్యవసాయ చట్టాలు, లేబర్ కోడ్స్, ఇంకా ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక బిల్లుల్ని చర్చ లేకుండా పార్లమెంట్ లో ఆమోదించడం కుట్ర! లాక్ డౌన్ కుట్రతో పాటు ఆ కాలపు మోడీ సర్కార్ కుట్రల జాబితా పెద్దదే! తమ కుట్రల్ని కప్పిపెట్టి ముస్లిం మతాన్ని బలి పశువు చేయడం కుట్ర! నిజాముద్దీన్, మర్కజ్ ముస్లిం మత సమ్మేళనం కోవిడ్ వ్యాప్తికి ఓ కుట్రగా ప్రజల్ని రెచ్చగొట్టింది. ఆ మత సమ్మేళనానికి కోవిడ్ సోకిన విదేశీ మత గురువులు తెచ్చి, వారి ద్వారా హిందువులకు కోవిడ్ వ్యాప్తి చేసే కుట్రగా ప్రచారం చేయించింది. ఆ ప్రచారంతో సాధారణ హిందువుల్లో నాడు ఎన్ని అపోహలు ఏర్పడ్డాయో! ముస్లిమ్స్ ఇళ్ల పై ఎన్ని దాడులు జరిగాయో!యూపీ, ఢిల్లీల్లో ముస్లిం నివాసాలపై ఫాసిస్టు మతోన్మాద మూక దాడులు జరిగాయో! మెట్రోపాలిటీన్ నగరాల్లో అపార్ట్మెంట్స్, కాలనీలలో ముస్లిమ్ కుటుంబాలెన్ని సాంఘిక బహిష్కరణకి గురయ్యాయో! లాక్ డౌన్ సడలింపు తర్వాత పొట్ట పోషణ కోసం కూలి పనులకు బయటకి వచ్చిన ముస్లిం శ్రామికుల పై ఎన్ని భౌతిక దాడులు జరిగాయో! ఉత్తరాది రాష్ట్రాలలో పండ్లు, కూరగాయల వెండర్స్ కి, ముస్లిం ఆటో, ట్రక్కు డ్రైవర్లకు ఎన్ని రకాల భౌతిక దాడులు ఎదురయ్యాయో! రోడ్లపై నడవడానికి సైతం ముస్లిమ్స్ తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఎలా వణకి పోయారో! అవి పీడ కలలు కాదు. నిజంగా అనుభవించిన వాస్తవ విషాద గాథలు! తాము చేయని నేరానికి బలిపశువులైన చరిత్ర! ఓ వారంలో 64 నెలలు నిండనున్న సందర్భంగా 17-7-2025 న ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. మూడురోజులైనది. గోదీ మీడియా వ్యూహాత్మక మౌనం వహించింది. ఇది కూడా ఓ పరమ కుట్ర! కోవిడ్ కుట్రదార్లుగా ఆరోపిస్తూ నాటి ముస్లిం సమ్మేళనం నిర్వహించిన 70 మంది మీద 16 ఎఫ్ ఐ ఆర్ లు పోలీసులు నమోదు చేశారు. ఎందరు జైళ్లకు వెళ్ళారో! ఎన్ని బాధలు పడ్డారో! ఎన్ని మానసిక వేదనలు భరించారో! గత గురువారం ఢిల్లీ హైకోర్టు 76 ఎఫ్ ఐ ఆర్ లను కొట్టివేసింది. ఆధారాలు



లేవని స్పష్టం చేసింది. వారు నిర్దోషులని స్పష్టం చేసింది. తీర్పు ఇచ్చిన మహిళా జడ్జి జస్టిస్ నీనా బన్సాల్ కృష్ణ ఓ ముస్లిం కాదు. ఓ విప్లవవాది కాదు. ఓ కమ్యూనిస్టు కాదు. ఓ రాజ్యాంగవాదిగా తీర్పు ఇవ్వడం గమనార్హం! మత పెద్దల వివరణల్ని తీసుకోవాలనే కనీస నీతి కూడా పాటించకుండా, విశ్వసనీయ వార్తల పేరిట మోడీ సర్కార్ ఫాసిస్టు ఎజెండాలో భాగంగా గోది మీడియా నిరపరాదుల్ని దేశప్రజల్లో పెద్ద నేరస్తుల్ని చేసింది. తానే జడ్జి పాత్ర పోషించింది. అది నూటికి నూరుపాళ్ళు తప్పంటూ ఇప్పుడు అసలు తీర్పు వెలువడింది. మత సమ్మేళన కర్తలే కాకు ఇరవై కోట్ల మంది ముస్లింలు అనుభవించిన భౌతిక, నైతిక, రాజకీయ, మానసిక గాయాల మాట ఏమిటి? వారి నష్టాలను ఎవరు భర్తీ చేయగలరు? మానసిక గాయాలను ఎవరు మాన్పించగలరు?ఈ తీర్పు తర్వాతనైనా తప్పు గుర్తించి వాస్తవాన్ని అది ఎందుకు ప్రచారం చేయలేదని ప్రశ్నిద్దాం. అది మీడియాపై భ్రమలు గల సామాన్య ప్రజలలో స్వానుభవ చైతన్యం కలిగించడం కోసమే. వారి మనస్సుల్లో భ్రమలను తొలగించడం కోసమే. మనమే గోదీ మీడియా పట్ల భ్రమలతో కాదు. హిందూ ముస్లిం ప్రజల మధ్య ద్వేషం రెచ్చగొట్టే బడా కార్పొరేట్ ఫాసిస్టు ఎజెండాను బట్టబయలు చేసే లక్ష్యానికి తీర్పుని ఓ సాధనంగా మారుద్దాం. రాజ్యాంగేతర ఫాసిస్టు శక్తుల కుట్రల్ని రాజ్యాంగ బద్ధ కోర్టుల తీర్పులతో ఇటీవల బట్టబయలయ్యే ఉదాహరణలు తెల్సిందే! ఐతే ఫాసిస్టు కుట్రలకు జరిగే విస్తృత ప్రచారం అవి ఓటమి పొందిన సందర్భాలలో జరగడం లేదు. ఈ సందర్భంగా కూడా అదే జరిగింది. తాజా ఢిల్లీ హైకోర్టు తీర్పుకు కూడా విస్తృత ప్రాచుర్యం కల్పిద్దాం. చిన్న వార్తా పత్రికలతో పాటు స్థానిక దిన, వార పత్రికలు, యూట్యూబ్ ఛానళ్ళు, పేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్ వంటి ప్రత్యామ్నాయ ప్రచార, ప్రసార సాధనాల ద్వారా వీలైనంత విస్తృతంగా ప్రచారం చేపడదాం.

## దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో...

అక్షరవిజేత దేవరకొండ

దేవరకొండ మండల కేంద్రంలో సంస్థాగత మండల స్థాయి కార్యశాల దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ మండలం ప్రబారి చెనమోని రాములు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలంతా బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ప్రతి గ్రామములో రాష్ట్ర జిల్లా మండల నాయకులు బూత్ అధ్యక్షులు ప్రతి ఒక్కరూ స్థానిక ఎలక్షన్లో ప్రతి గ్రామంలో ఎంపీటీసీ స్థానాలు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలు నాయకులకు కోరారు భారత ప్రభుత్వము గత 11 సంవత్సరాల నుంచి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది అన్నారు మరియు ప్రతి గ్రామములోని కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి తెలియపరచాలని కార్యకర్తలను కోరారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వము చెప్పిన హామీలు ప్రజలకు





అన్యాయం చేసిందని గత ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి చెప్పాలని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు పాలు చేస్తున్న ఈ యొక్క పాలకులను బుద్ధి చెప్పేలాగా ప్రజలు అందరూ ఈసారి స్థానిక ఎలక్షన్లు భారతీయ జనతా పార్టీని గెలిపించాలని మండల ప్రజలకు కోరారు కేంద్రం నుండి వచ్చిన గ్రామ పంచాయతీలోని అభివృద్ధి చేస్తున్న ఏకైక ప్రభుత్వం భారత ప్రభుత్వం అది నరేంద్ర మోడీ యొక్క ఆధ్వర్యంలోనే శుక్రవారం గ్రామాలలో అనేక సంక్షేమ పథకాలు అందే లాగా చేస్తున్న ప్రభుత్వం బిజెపి కాబట్టి ఈసారి బిజెపిని ఆదరించాలని మండల ప్రజలను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నల్గొండ జిల్లా కౌన్సిల్ నెంబర్ గుండాల అంజయ్య, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ జల్దా భాస్కర్, రెడ్డి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి నీలం తిరుపతయ్య, జయప్రకాష్ నాయక్ ,సముద్రాల సహదేవ్, చిలక రాజు బిక్కు, కోశాధికారి కేలావత్ శంకర్ నాయక్, మండల కార్యదర్శి, బాలస్వామి, కార్యవర్గ సభ్యులు యాదగిరి, హనుమంతు నాయక్, దేవ్ జి, దసురు నాయక్, లచ్చిరాం నాయక్, శ్యామ్ , లక్ష్మణ్, జయరాం నాయక్, వెంకటయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్

అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం

టేకులగూడెం వైకుంఠ ధామం పరిసర ప్రాంతంలో గంజాయి సేవిస్తున్నారు సమాచారం మేరకు పేరూర్ ఎస్సై కృష్ణ ప్రసాద్ పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లగా ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనపడగా వారి దగ్గర చెక్ చేయగా 256గ్రామ్స్ గంజాయి దాని విలువ 12800 స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగింది

నేరస్థుల వివరాలు

జవ్వ గణేష్ తండ్రి పేరు మల్లయ్య టేకులగూడెం వాజెడు మండలం గుడిపటి గణేష్ తండ్రి పేరు జబ్బార్ చిన్నబోయినపల్లిఏటూరునాగారం మండలం వీరు చత్తిస్గహాడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మద్దెడు ఏరియా నుండి వారు కొంత సేవించడానికి కొంత



ఎక్కువ ధర కి అమ్మడం కోసం తీసుకొచ్చారని చెప్పడం జరిగింది పైన తెలిపినటువంటి ఇద్దరు నేరస్థుల పైన కేసు నమోదు చేయడం జరిగింది ఇద్దరు నేరస్థులలో గుడిపాటి గణేష్ చిన్నబోయినపల్లి అతను పారిపోగా జవ్వ గణేష్ టేకులగూడెం అనే నేరస్తున్ని అరెస్ట్ చేసి ఈ రోజు జ్యూడిషల్ రిమాండ్ కోసం ములుగు కోర్ట్ కి పంపడం జరిగింది

ఈ సంఘటనలో పోలీస్ సిబ్బంది అన్వేష్, నరేష్, నారాయణ మూర్తి, మరేశ్వర్ రావు పాల్గొనడం జరిగింది

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ డి అనిత డివిజన్లో ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శులు సరైన సమయపాలన , విధుల పట్ల నిర్లక్ష్యత వహించడం పై ఆర్డీవో, ఎండిఓ వినతి పత్రం అందజేత జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ రెవెన్యూ డివిజన్లో సమయ పాలన పాటించని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి డి.అనిత మరియు డివిజన్లో ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శులపై వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆర్డిఓ పి.రమణారెడ్డి, ఎంపీడీవో డానియల్ వినతి పత్రాలు అందజేస్తూ పంచాయతీ కార్యదర్శులు డి.అనిత సమయపాలన పాటించకపోవడం రోజు వారి విధులను, ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తూ





స్థానికంగా ఉండకపోవడం వల్ల ప్రజలు ఎంతో మనోవేదనకు గురవుతున్నారని అదేవిధంగా దేవరకొండ రెవెన్యూ డివిజన్లో ఉన్నటువంటి గ్రామపంచాయతీ కార్యదర్శి కూడా విధుల పట్ల నిర్లక్ష్యం సమయపాలన పాటించకపోవడం పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా గ్రామాలలో ఉండకపోవడం వల్ల ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండవలసిన వీరే ప్రజలకు ప్రభుత్వంపై వ్యతిరేక భావన కలిగేలా చేస్తున్నారని వారి నిర్లక్ష్య వైఖరి తెలియజేస్తుందని ఇలాంటి వారిపై తక్షణమే విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు చేపట్టి ప్రజలకు న్యాయం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో వరికుప్పల శ్రీను ఆర్మీ , కూరెళ్ళ కృష్ణమాచారి, గడ్డం బిక్షమయ్య, అప్పం వీరయ్య, పాత్లావత్ లక్ష్మణ్ నాయక్, కానుగుల మోహన్ , రెడ్డి యాదయ్య, రెడ్డి కోటేశ్వరరావు , గండూరి లక్ష్మణ్, వంగూరి సైదులు, శాంమ్సన్, నేతాల వెంకటయ్య, యాదయ్య గోలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలి

**ఆగస్టు 13న క్విట్ ఇండియా కార్పొరేషన్ డే నిర్వహణ**

**ట్రంప్, మోడీల దిష్టిబొమ్మలను దహనం చేయాలి**

**రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ**




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆగస్టు 13న క్విట్ ఇండియా కార్పొరేషన్ డే నిర్వహణలో భాగంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను రైతు సంఘాల ఆధ్వర్యంలో దహనం చేయాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి పద్మ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈ గోపాల్ రెడ్డి అధ్యక్షతన రైతు సంఘం సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ,వ్యవసాయ రంగంలోకి ఆదాని అంబానీలను ప్రోత్సహిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాతో కుదిరిన ఒప్పందం ప్రకారం భారతదేశ రైతాంగాన్ని నట్టేట ముంచడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆగస్టు 13న అన్ని గ్రామాల్లో రైతు సంఘాల ఆధ్వర్యంలో ట్రంప్, మోడీ దిష్టిబొమ్మలను దహనం చేయాలని, కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చే వరకు రైతు ఉద్యమం ఆగదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభు లింగం, జిల్లా కార్యదర్శి వెంకటేష్, సురేష్, అబ్దుల్లా, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో చలో వేములవాడ!!



అక్షర విజేత, శివంపేట.

రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ఘన విజయం సాధించిన సందర్భంగా వేములవాడలో జరిగిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, నర్సాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో సుమారు 20 వాహనాలలో మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణం రామాయంపేట, నర్సాపూర్ కౌడిపల్లి, వెల్దుర్తి, శివంపేట కొల్చారం, తదితర మండలాల నుంచి మున్నూరు కాపు కులస్తులు వేములవాడ తరలి వెళ్లారు. ఎంకె సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ప్రమాణ స్వీకార మహోత్సవ సభ ముగిసిన తర్వాత వేములవాడలోని శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామిని, అలాగే బద్ది పోచమ్మ ఆలయాల్లో అమ్మవారిని, స్వామి వారి దర్శించుకొని ఆలయాల్లో ఆయన కార్యవర్గంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన సంఘం యొక్క కమిటీలను వేసుకొని గ్రామీణ స్థాయి నుంచి సంఘాలను బలోపేతం చేస్తామన్నారు అందరం సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. వీలైనంత త్వరలోనే సభ్యత్వ నమోదు, గ్రామ, మండల, జిల్లా కమిటీల నియామకం చేపడతామన్నారు. ప్రస్తుత రాజకీయ సమాజంలో మున్నూరు కాపుల పాత్ర చాలా తక్కువగా ఉన్నదని ప్రభుత్వాలు మనల్ని చిన్న చూపు చూడడం తగదని, రాబోయే రోజులలో మన సత్తా మన సమ్మేళనం ఏమిటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చల్ల నరేందర్, దేమే యాదగిరి, వీర్ కుమార్, పద్మ రాజశేఖర్, ఏ మల్లేశం, జి మహేష్, ఏ కుశయ్య, ఏ రాజు, లతో పాటు కుల పెద్దలు, సంఘ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుండి హుస్నాబాద్ లో 'మోదీ గిఫ్ట్' సైకిళ్ల పంపిణీ షూరు...

### సీఎస్సార్ ఫండ్స్ తో సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



అక్షర విజేత: హుస్నాబాద్

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ "మోదీ గిఫ్ట్" పేరుతో శనివారం సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా పలువురు ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ దాదాపు 20 వేల స్కూళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈనెల 9న కరీంనగర్ నియోజకవర్గంలో సైకిళ్ల పంపిణీ ప్రారంభమైన విషయం విదితమే. 15న సిరిసిల్ల జిల్లాలో, 17న హుజూరాబాద్ లో వేలాది సైకిళ్ల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. అందులో భాగంగా శనివారం నుండి హుస్నాబాద్ నియోజకవర్గంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ ఒక్కడి కళ్లలో ఆనందం...20 వేల మందికి 'దారి' చూపుతోంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ కు ఆలోచన రావడానికి ప్రధాన కారణం నిర్మల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామమైన నందన్ బామినిలో అత్యంత పేదరికం అనుభవిస్తూ మానసిక రోగిగా మారిన 11 ఏళ్ల పిల్లాడు రాంచరణ్. ప్రజాసంగ్రామ యాత్రలో 1650 కి.మీల పాదయాత్ర చేసిన బండి సంజయ్ కుమార్ అందులో భాగంగా ఆ గ్రామానికి వెళ్ళగా ఎదురుగా కనబడిన పూరిగుడెసె వద్దకు వెళ్లగా మొట్టమొదట కన్పించిన దృశ్యం ఆ పిల్లవాడి మానసిక స్థితి. అందరూ రాంచరణ్ ను పిచ్చోడిగా చూస్తే. బండి సంజయ్ కు మాత్రం అతనితో మాట్లాడిన కాసేపటికే అతను పిచ్చోడు కాదని అర్థమైంది. "నీకు ఏం ఇష్టం. స్కూల్ కు ఎందుకు వెళ్లడం లేదు"అని అడిగితే "నాకు సైకిల్ అంటే చాలా ఇష్టం. అందరూ సైకిల్ పై స్కూల్ కు వెళు తున్నారు. నేను అడిగినా నాకు ఎవరూ సైకిల్ ఇవ్వడం లేదు"అని బదులిచ్చారు. సైకిల్ కొనిస్తే స్కూల్ కు వెళ్లి చదువుకుంటావా? అని అడిగితే "సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు పోతా" అని ఆ పిల్లవాడు ఇచ్చిన జవాబు విన్న బండి సంజయ్ నేరుగా అతనని షాపుకు తీసుకెళ్లి సైకిల్ కొనిచ్చారు. సైకిల్ వచ్చిందనే ఆనందంలో ఆ పిల్లవాడు బండి సంజయ్ ను అమ్మలా పెనవేసుకుని ముద్దుపెడుతూ చిందించిన చిరునవ్వు... బండి సంజయ్ మనసులో బలంగా నాటుకుపోయింది. దాని ఫలితమే రెండోసారి ఎంపీగా గెలిచిన వెంటనే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్ల పంపిణీ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. వాస్తవానికి బండి సంజయ్ స్వతహాగా ధనికుడు కాదు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి. హిందుత్వమే ప్రాణంగా బతుకుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ తన వద్దకు వచ్చే వాళ్లకు లేదు అనుకుండా చేతనైనంత సాయం చేసేంతటి వ్యక్తిత్వం కలిగిన మానవత్వం పరిమళించే నాయకుడు బండి సంజయ్. రెండోసారి ఎంపీ కావడం, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో తన వద్దకు వచ్చే పలు సంస్థలు, పారిశ్రామికవేత్తల సహకారంతో సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సీఎస్సార్) ఫండ్స్ తో "మోదీ గిఫ్ట్" పేరుతో 20 వేలకు పైగా సైకిళ్లను కొనుగోలు చేసి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, శిశు మందిర్ స్కూళ్లలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సైకిళ్ల పంపిణీలో ఎలాంటి అక్రమాలు, అవినీతి ఉ ండకూడదని, నేరుగా విద్యార్థులకే అందాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. ఏ ప్రభుత్వ పాఠశాలలో ఎంత మంది టెన్త్ చదివే విద్యార్థులున్నారు? గ్రామాలు, మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లాల వారీగా జాబితాను సేకరించి ఆ మేరకు సైకిళ్లను ఆయా పాఠశాలలకు పంపి విద్యార్థులకు అందజేసే బాధ్యతను అధికారులతోపాటు పార్టీ పక్షాన ఒక ప్రతినిధిపై ఉంచారు. ప్రస్తుతం సైకిళ్ల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. సైకిళ్లు అందుకున్న విద్యార్థుల ఆనందానికి ఆవధుల్లేకుండా పోయాయి. ఠంచన్ గా స్కూల్ కు వెళు తున్నారు. స్కూల్ టైం అయిపోగానే రయ్ మంటూ ఇంటికి తిరిగి వస్తున్నారు.

# సిద్దిపేట్ మహాసభను విజయవంతం చేద్దాం

**-మీడియా సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెల్లడి**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 28 వ తేదీన చలో సిద్దిపేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అక్కడ జరిగే మహాసభను విజయవంతం చేద్దామని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లేడి గంగాధర్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 28 వ తేదీన సిద్దిపేటలో మహాసభ నిర్వహిస్తున్నామని ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి విచ్చేస్తున్నారన్నారు. మంత్రి ముందు న్యాయమైన 8 డిమాండ్లను ఉంచి పరిష్కరించేందుకు రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని 14 రంగాల కార్మికులందరూ స్వచ్ఛందంగా పనులు నిలిపివేసి సిద్దిపేట్ మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులు పెంచాల వేణు, సెక్రెటరీ ఎస్.కె ఆరిఫ్, కోశాధికారి రామాంజనేయులు, రాష్ట్ర నాయకులు డి శాంతయ్య, ఎస్కే అనీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రహీం భాయ్,, కోశాధికారి వై సాయిబాబా, షిండే బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యత లక్ష్యంగా పనిచేద్దాం

**రాజవర్ధన్ రెడ్డి హిందూ వాహిని ద్వి రాష్ట్ర అధ్యక్షులు**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

హిందువులను అందరినీ ఏకాథాటిగా ఒకే నినాదం,ఒకే విధానం.ద్వారా తీసుకొచ్చే సంస్థనే హిందూ వాహిని అని హిందూ వాహిని ద్వి రాష్ట్రాల అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి అన్నారు.వనపర్తి పట్టణం కేంద్రంలో తరుణి బ్యాంకేక్ట్ హాల్ నందు హిందూ వాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ ప్రముఖుల సమావేశం లో మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు కులాలను పక్కకి పెట్టి మనమంతా ఒక్కటే అనే భావనను చాటిచెప్పే సమయం వచ్చిందన్నారు.అంతే కాకుండా మన వంశపర్యంగా వస్తున్న కులాల వారి వృత్తిని గౌరవిస్తూ పర మతాలకు అవకాశం ఇవ్వకుండా ప్రతి ఒక్కరు నేర్చుకొని మనకంటూ స్థానాన్ని సంపాదించుకోవాలని కేవలం మన దేశ యువత నీ, ఆర్థిక వ్యవస్థ దెబ్బ తీయడానికే కొన్ని శత్రు దేశాలు పన్నిన కుట్రలో భాగంగానే మన యువతను హిందూ అమ్మాయిలను టార్గెట్ చేస్తూ ప్రేమ , బెస్టీ, అనే కొత్త కొత్త పాశ్చాత్య సంస్కృతి పేరిట దగ్గరికి చేసుకొని డ్రగ్స్, గంజాయి,వంటి ఆరోగ్యానికి హానికరమైన వాటిని అలవాటు చేయించి సమాజాన్ని నాశనం చేయాలని కుట్ర పన్నారు. తల్లిదండ్రులు తమ తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని వారు చేసే అలవాట్లు,పక్కల తిరుగే వారిని గమనించేలా ఉండాలని లేదంటే హూహించని పరిణామాలు జరగొచ్చు.మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళలలో చైతన్యాన్ని పెంపొందిస్తూ ఇటు సమాజాన్ని అటు పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని రాబోయే రోజుల్లో ఎలాంటి యుద్ధాలు వచ్చిన ఆటంకాలు వచ్చిన అందరం ఏకైమై వచ్చి ఎదుర్కొనీ తిప్పి కొట్టే దిశగా మనం ఎదగాలని ఈ సమావేశం ద్వారా ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాను అని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ ముడుపు యాది రెడ్డి , తెలంగాణ రాష్ట్ర సహా సంయోజక్ హరి చంద్ర రెడ్డి, విభాగ్ కన్వీనర్ అభిలాష్ జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్,కో కన్వీనర్ లు శ్రీకాంత్, నవీన్ ,పట్టణ కన్వీనర్ నంద ,కో కన్వీనర్ మూర్తి, సంతోష్ , నీలేష్,కార్తీక్ , భరత్,సంతోష్, నికిల్ సాయి ,తదితర జిల్లా పట్టణ హిందూ వాహిని కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

# ముగ్గురు సైబర్ నేరస్థులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైం పోలీసులుయి

**-ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్.**



అక్షర విజేత ఖమ్మం:ు

ఆధార్ కార్డ్ ద్వారా సిమ్ములు తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు , జాబ్ ఫ్రాడ్స్ , మనీలాండరింగ్ జరిగాయని, ఈ కేసులలో అరెస్టు చేస్తామని నేతాజీ నగర్ ఖమ్మం అర్బన్ మండలం కి చెందిన రిటైర్డ్ ఉ ద్యోగి ని బెదిరించి, డిజటల్ అరెస్టు చేసి సుమారు 59 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు అనంతపురం , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడుని ఫోన్ లో జాబ్ ఫ్రాడ్స్ , మనీలాండరింగ్ కి పాల్పడ్డారని, బెంగళూరు పోలీసులమని, డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలుదఫాలుగా సుమారు 59 లక్షలు రూపాయలు దోచుకున్న కేసులో రూ. 9 లక్షలు అకౌంట్ కి వెళ్ళిన డి. యెర్రి స్వామి, వయస్సు 35 సం,లును అరెస్ట్ చేసి విచారించగా తను మరియు ఇంకో ఇద్దరు ఈ. లక్ష్మానాయక్ , వయస్సు 35 సం" లు మరియు కె .నారాయణ రెడ్డి, వయస్సు 49 సం" లు కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నారు . అట్టి ముగ్గురిని అనంతపురం లో అరెస్ట్ చేసినట్లు, ముగ్గురు నిందితులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరచి, రిమాండ్ కి తరలించారని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం లో నిందుతుల్ని అరెస్టు చేసి, ఖమ్మంకి తీసువచ్చి, రిమాండ్ చేసిన సైబర్ క్రైం ఇన్- ఛార్జి డి.ఎస్పి. టి. లక్ష్మినారాయణ కి, ఇన్స్పెక్టర్ యాసిన్ అలీ ని, ఎస్సైలు రంజితకుమార్, సహకరించిన ఎస్సై విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి. అభినందించారు.

printed,published and owned by DR.B ANILKUMAR,@ 407 THARNAKA,HYDERABAD, Telangana state ,published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 ,Warangal Dist.Teangana state , EDITER DR.B.ANILKUMAR,RNI NO TELTEL/2021/81079,cell : 7702866885,vijethateluguddaily@gmail.com